

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

చిత్తూరు తిరుపతి

మంగళవారం 13 మే 2025



## గంగులపూడి ఎస్సీ, ఎస్టీల భూములు
# వైసీపీ నాయకుల కబ్జా

ఇతర ప్రాంతాలు వారికి విక్రయాలు

ఎస్సీ, ఎస్టీలకు న్యాయం చేయండని గ్రామస్తులు అధికారులకు వినతి



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి మండలం గంగలపూడి ఎస్సీ ఎస్టీ భూములు కొంతమంది కబ్జా దారులు మా భూములు మాకు తెలియకుండానే ఇతర ప్రాంతాలు వారికి విక్రయించి సొమ్ము చేసుకున్నారని గంగలపూడి ఎస్సీ, ఎస్టీలు తిరుపతి జిల్లా కలెక్టర్. శ్రీకాళహస్తి ఆర్డీఓ, తుహసీల్దారులకు వినతి పత్రాలు ఇచ్చి కాళ్లరిగేలా తిరుగుతున్నామని వేల వేడు ఎస్సీ ఎస్టీ లు తెలిపారు. రెవెన్యూ గంగలపూడి ఎస్సీ, ఎస్టీలు భూములు 40 సంవత్సరాలు నుండి అనుభవంలో ఉన్న భూములు సుమారు 50ఎకరాలు అధికార దాహంతో గత వైయస్సార్ పార్టీ నాయకులు ఆక్రమించారు. ఈ భూములను చట్ట వ్యతి రేకంగా ఫ్రీ ఓల్డ్‌లోకి మార్పులు చేసి కొంత భూమిని ఇతర ప్రాంతాలు వారికి విక్రయా లు చేయడం జరిగింది. గత వైయస్సార్ పార్టీ పరిపాల నలో మాజీ ఎమ్మెల్యే అనుచరులు బినామీలుగా వ్యవహ రించి ప్రభుత్వభూములు, పేదలు భూములు అప్పనంగా కబ్జాలు చేసి ఎస్సీ, ఎస్టీలను భయభ్రాంతులుకు గురిచేసి ఇతర ప్రాంతాల వారికి విక్రయాలు జరిపారన్నారు. శ్రీకాళహస్తి మండలం గంగలపూడి గ్రామంలో ఉండే భూములు ఏర్పేడు మండలం పల్లంపేట

మిగతా 2లో



## వైభవంగా వైశాఖ పౌర్ణమి గరుడ సేవ

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారి ఆలయంలో వైశాఖ పౌర్ణమిని పురస్కరించుకొని గరుడసేవ వైభవంగా నిర్వహించారు. ప్రతి నెల పౌర్ణమి నాడు మలయప్ప స్వామి గరుడ వాహనంను అధిరోహించి భక్తులను కటాక్షించడం ఆనవాయితీగా వస్తోంది. వైశాఖ పౌర్ణమి రాత్రి 7గంటలకు సర్వాలంకార భూషితుడైన మలయప్ప స్వామి గరుడునిపై ఆలయ మాడ వీధుల్లో విహరిస్తూ భక్తులను కటాక్షించారు. తిరుమాడ వీధుల్లో విహరిస్తున్న మలయప్ప స్వామి వారికి భక్తులు కర్పూర నీరాజనాలు పలికారు. గరుడ వాహనంపై విహరిస్తున్న మలయప్పస్వామిని దర్శనంతో

మిగతా 8లో

## స్వర్ణరథంపై మెరిసిన పద్మావతి అమ్మవారు

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుచానూరు పద్మావతి అమ్మవారి వార్షిక వసంతోత్సవాల్లో భాగంగా రెండో రోజైన సోమవారం స్వర్ణరథం పై అమ్మవారు భక్తులకు అభయమిచ్చారు. స్వర్ణరథంపై అమ్మవారిని దర్శిస్తే తలచిన పనులు నెరవేరడంతో పాటు, మరో జన్మ ఉండదని అర్చ కులు తెలిపారు. ఇందులో భాగంగా ఉదయం సుప్రభాతంతో అమ్మవారి ని మేల్కొలిపి సహస్రనామార్చన నిర్వహించారు. అనంతరం ఉత్సవర్లను ఊరేగింపుగా స్వర్ణరథం మంటపానికి తీసుకొచ్చారు. ఉదయం 9.45 గంటల నుండి స్వర్ణరథోత్సవం నిర్వహించారు. బంగారు రథాన్ని అధిరో హించిన అమ్మవారు ఆలయ నాలుగు మాడవీధుల్లో విహరించి భక్తులకు దర్శనమిచ్చారు. మధ్యాహ్నం 2.30 నుండి 4.30 గంటల వరకు అమ్మ వారి ఉత్సవర్లకు శుక్రవారపు తోటలో స్నపనతిరుమంజనం నిర్వహించ నున్నారు. ఇందులో భాగంగా పసుపు, కుంకుమ, పాలు,



మిగతా 8లో

## ఆకట్టుకున్న గంగమ్మ వేషధారణలు

5లో






## పేదలను ఇబ్బందులకు గురిచేస్తే కఠిన చర్యలు

### ఎమ్మెల్యే పాశిం సునీల్‌కుమార్

**గూడూరు, మేజర్‌న్యూస్:** పేద ప్రజలు ఇబ్బందులకు గురి చేసే సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎంఎల్ఏ డాక్టర్ పాశిం సునీల్‌కుమార్ అధికారులకు సూచించారు. సోమవారం ఉదయం మండల అధికారులతో ఎంఎల్ఏ సమీక్షా సమావేశం నిర్వహించారు. పార్టీ వర్గాల నుంచి మండల అధికారులు, సిబ్బందిపై వస్తున్న పలు ఆరోపణలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ప్రజల పనులు చేయడంలో సిబ్బంది నిర్లజ్జాగా వ్యవహరిస్తూ అవకతవకలకు పాల్పడుతున్నట్లు ఆరోపించారు. ఎవరు దగ్గరైనా డబ్బులు తీసుకొనే విధంగా దిగజారి పోయారన్నారు. పేదలను ఇబ్బందులకు గురి చేసే సిబ్బందిపనై చూసీ చూడనట్లు వ్యవహిరస్తే అధికారులను ఉపేక్షించేది లేదన్నారు. ప్రధానంగా రెవెన్యూ కార్యాయలం వస్తున్న అవకతవలకపై అధికారులపై చర్చించారు. పేదలకు పనులు చేసేందుకు చిత్తశుద్దతో అధికారులు వ్యవహరించాలన్నారు. అవకతవకలు పురావృత్తం అయితే కఠిన చర్యలు తప్పవన్నారు. ఈ సమావేశంలో తహసిల్దార్ చంద్రశేఖర్, పట్టణ అధ్యక్షులు పులిమి శ్రీనివాసులు, శీలం కిరణ్‌కుమార్, బిల్లు చెంచురామయ్య, మండల అధ్యక్షులు వెంకటేశ్వర్లురాజు,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## పారిశుద్ధ్య కార్మికుల సమ్మెకు పిలుపు

**బంగారుపాలెం, మేజర్‌న్యూస్:** మండలంలోని తగ్గువారిపల్లి, బంగారుపాళ్యం పంచాయతీల పరిధిలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులు సోమవారం రాష్ట్ర పంచాయతీరాజ్ యూనియన్ పిలుపు మేరకు ఈనెల 20వ తేదీ దేశ వ్యాప్తంగా చేపడుతున్న సమ్మెలో భాగంగా కార్మికులకు కనీస వేతనం 21వేలు ఇవ్వాలని, కార్మికులకు పిఎఫ్, ఇఎస్ఐ, గుర్తింపు కార్డులు ఇవ్వాలనే డిమాండ్ లతో కూడిన సమ్మె నోటీసును ఎంపిడిఓ శ్రీధర్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో మధు, లక్షయ్య, పూర్ణచంద్ర,పోన్ మణి, కన్నయ్య, వల్లెమ్మ, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పీ

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** జిల్లా నలుమూలల నుండి సోమవారం నాడు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం జరిగింది. ప్రజల నుండి జిల్లా ఎస్పీ నేరుగా ఫిర్యాదులను స్వీకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బాధితులు చెబుతున్న ప్రతి ఒక్క సమస్యలను వివరాలతో సహా ఎస్పీ అడిగి తెలుసుకుని సంబంధిత అధికారులకు పంపించి త్వరగా పరిష్కరించమని ఆదేశించారు. బాధితులు చెబుతున్న మాటలలో వాస్తవికతను దృష్టిలో పెట్టుకుని సమస్యలను పరిష్కరించడంలో వేగం పెంచాలని అధికారులకు ఆదేశించిన ఎస్పీ బాధితులు మన వద్దకు వచ్చి ఫిర్యాదు చేస్తే ఆసమస్యను మనం పరిష్కరిస్తే వాళ్ళకు కలిగే అనందం చెప్పలేనిదన్నారు.ప్రతి ఒక్క సిబ్బంది ప్రజల సమస్యలను పరిష్కరించడంలో జవాబుదారీతనం కలిగి ఉండాలన్నారు. ప్రత్యేకించి వికలాంగులు, వృద్ధులు, మహిళల ఫిర్యాదులకు మొదట ప్రాధాన్యత ఇవ్వాలని మరోసారి సిబ్బందికి అదేశించారు.





అవకాశాన్ని బట్టి వికలాంగులు, వృద్ధులు, మహిళల సమస్యలను సత్వరమే సమగ్ర విచారణ జరిపి, వారి సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ తెలిపారు. జిల్లా పోలీస్ కార్యాలయానికి రాలేనటువంటి ప్రజలు జిల్లాలోని పోలీస్ స్టేషన్లో, సర్కిల్ కార్యాలయాలు, సబ్ డివిజన్ కార్యాలయాలలో ఫిర్యాదు చేయవచ్చన్నారు. ఆ ఫిర్యాదులను లిమీకోసం – ప్రజా సమస్య పరిష్కార వేదికలి ఫిర్యాదులుగానే పరిగణించి సకాలంలో సత్వర న్యాయం చేయడం జరుగుతుందని ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు తెలిపారు. ఆయా పోలీస్ స్టేషన్‌లో అధికారులు స్పందించని పక్షంలో అలాంటి సిబ్బందిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. సోమవారం 86 ఫిర్యాదులు వచ్చాయని వాటిని సంబంధిత పోలీస్ అధికారులకు అప్పగించి సకాలంలో పరిష్కార మార్గం చూపవలసిందిగా ఆదేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు కే రవి మనోహరాచారి శాంతిభద్రతలు , నాగభూషణరావు అదనపు ఎస్పీ క్రైమ్స్, డిఎస్పీలు నరసింహ మూర్తి, సిఐలు సాధిక్ ఆలీ ఎస్బి,, కె. వి.ఎస్.నాయుడు , రవీంద్ర, శ్రీనివాస్ రావు, నాగార్జున రెడ్డి, సంగమేశ్వర్ రావు, శ్రీనివాసులు, చిన్నగోవిందు ఫిర్యాదుదారులు పాల్గొన్నారు.

## గంగలపూడి ఎస్సీ, ఎస్టీల భూములు వైసీపీ నాయకుల కబ్జా



(మొదటిపేజీ తరువాయి)

గ్రామస్తులు ప్రస్తుత వైసీపీ నాయకులు శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి ఆదేశాలు ప్రకారం ఎస్సీ ఎస్టీ భూములు కబ్జా చేయడం జరిగింది. సర్వే నంబర్ 2. 402. 2. 2 పి. 402. 1.2.3.4.5.6.7లో సుమారు 20 ఎకరాలు. 40 సంవత్సరములు నుండి అనుభవంలో గంగలపూడి ఎస్టీలు అనుభవంలో ఉన్నది. ఆ భూమిని వైసిపి చోటా నాయకులు శ్రీకాళహస్తి మాజీ శాసన సభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి అనుచరులు. జనార్ధన్ యాదవ్. ఏ వెంకటేశ్వర్లు. మునెయ్య . బి వెంకటేశ్వర్లు. బినామీ పేరుతో రికార్డులు తారుమారు చేసి ఎస్సీ ఎస్టీలు అనుభవంలో ఉన్న భూములు ఇతర ప్రాంతాలు వారికి కొంత భూమిని విక్రయించడం జరిగింది. వైయస్సార్ పార్టీ నాయకులు గత ప్రభుత్వంలో అధికార దాహంతో విచ్చల విడిగా ప్రభుత్వ భూములు. పేదలు భూములు. కబ్జాలు చేశారు. గత ప్రభుత్వంలో గంగలపూడి ఎస్సీ ఎస్టీలపై రౌడీయిజం చేసి వారి భూములకు ఫెన్సింగ్ ఏర్పాటు వేయ్యడం జరిగింది. తెలుగుదేశం పార్టీ అభ్యర్థి బొజ్జల సుధీర్ రెడ్డి సతీమణి బొజ్జల రిషిత రెడ్డి పల్లం పేట గొల్ల పల్లికి తెలుగుదేశం పార్టీ ప్రచారం కొరకు వెళ్తే ముళ్ళ కంప వేసి. ప్రచారాన్ని అడ్డుకోవడం జరిగింది. తెలుగుదేశం పార్టీ బ్యానర్లు చించి వేయడం జరిగింది. రైస్ మిల్లు గోడను కూడా పగలగొట్టి తోసి వేయడం జరిగింది. ప్రజా ప్రతినిధులు అధికారులు స్పందించి పైభూములను స్వాధీనం చేసుకుని చట్ట పరమైన చర్యలు తీసుకొని గంగల పూడి ఎస్సీ ఎస్టీలకు న్యాయం చేయాలని తిరుపతి జిల్లా కలెక్టర్. శ్రీకాళహస్తి ఆర్డిఓ. శ్రీకాళహస్తి తాహసిల్దార్ కార్యాలయం చుట్టూ కాళ్లు అరిగేలా తిరుగుతున్నారు. ప్రభుత్వ అధికారులు స్పందించి కబ్జాదారులపై సెల్లు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## దాడి చేసిన వారిపై చర్య తీసుకోవాలి.. కలెక్టర్‌కు వినతి

**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** తిరుపతి రూరల్ మండలం అవిలాల గ్రామపంచాయతీ వినాయక నగర్ నందు పనిచేస్తున్న గ్రామపంచాయతీ సిబ్బందిపై కొంతమంది దాడికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని పంచాయతీ వర్కర్లు సోమవారం కలెక్టర్ కి విన్నవించడం జరిగింది. పంచాయితీ అభివృద్ధి కొరకు నిరంతరం కృషి చేస్తున్నామని అయితే కొంతమంది మాపై దాడులకు పాల్పడుతున్నారని సంబంధిత పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా పోలీసులు పట్టించుకోవడంలేదని వెంటనే అధికారులు స్పందించి మాకు న్యాయం చేయాలని సోమవారం జిల్లా కలెక్టర్‌కు పంచాయతీ సిబ్బంది ఫిర్యాదు చేయడం జరిగింది.



## నడివీధి గంగమ్మ జాతరకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు

### చిత్తూరు జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు

**చిత్తూరు క్రైమ్ మేజర్‌న్యూస్:** చిత్తూరు నగరంలో నిర్వహించనున్న నడివీధి గంగమ్మ జాతరకు పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని చిత్తూరు జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు తెలిపారు. సోమవారం స్థానిక పోలీసు పెరేడ్ గ్రౌండ్ నందు పోలీసు సిబ్బందికి నిర్వహణకు సంబంధించి దిశా నిర్దేశం చేశారు. ఎస్పీ మీడియాతో మాట్లాడుతూ నేడు, బుధవారం జరగనున్న నడివీధి గంగమ్మ జాతరకు 500ఉంది పోలీసు బందోబస్తుతో పాటు 24/7 జాతర ప్రాంతాలను సి.సి.కెమెరాల ద్వార నిరంతరం పర్యవేక్షణ కోసం ఇంటిగ్రేటెడ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని,భక్తుల రద్దీ ఎక్కువ ఉంటుంది కాబట్టి పిక్ పాకెటింగ్ లాంటివి జరగకుండా ప్రతి ఒక్కరి పై నిఘా ఉంచాలని,బందోబస్త్ సిబ్బందికి ఏవైనా ఆరోగ్య సమస్యలు వస్తే జాతర నోడల్ అధికారి అయినా అడిషనల్ ఎస్పీ కి తెలియజేయాలని తెలిపారు.

జాతరకు తగిన పోలీస్ సిబ్బందితో పాటు, అదనపు బలగాలతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తామని ప్రజలకు ఇబ్బంది లేకుండా ట్రాఫిక్ నియంత్రణ లో బాగంగా జాతర నిర్వహించే ప్రదేశాలలో ట్రాఫిక్ మళ్లింపు చేసామని తెలిపారు. పిక్ పాకెటింగ్, ఆకతాయిల వెకిలి చేష్టల నివారణకు నిష్ణాతులైన క్రైమ్ సిబ్బందితో ప్రత్యేక క్రైమ్ బృందాలు ఏర్పాటు చేసి నిరంతరం నిఘా ఉంచుతామని, జాతర సమయంలో ఎటువంటి చట్ట వ్యతిరేఖ కార్యకలాపాలకు పాల్పడకుండా శాంతి భద్రతలకు విఘాతం కలిగించకుండా జాతర సజావుగా జరిగేల సహకరించాలని పట్టణ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ ఇంచార్జ్ అడ్మిన్ ఎస్.ఆర్.రాజశేఖర రాజు, ఏ.ఆర్.అడిషనల్ ఎస్పీ శివానంద కిషోర్, చిత్తూరు సబ్–డివిజన్ డిఎస్పీ టి.సాయినాథ్, నగరి డి.ఎస్పీ సయ్యద్ మొహమ్మద్ అజీజ్, ఏఆర్ డిఎస్పీలు చిన్ని కృష్ణ,, మహబూబ్ బాష, పట్టణ ఇన్స్పెక్టర్లు, ఎస్ఐలు, బందోబస్త్ సిబ్బంది, జాతర నిర్వాహకులు పాల్గొన్నారు.



## చెరువు లోతట్టులో ఆక్రమణలు తొలగించండి సారూ

వాకాడు, మేజర్‌న్యూస్: వాకాడులోని ఇరిగేషన్ చెరువులో ఆక్రమణలు తొలగించి పాడి రైతులను కాపాడాలని స్థానిక రైతులు అధికారులను కోరారు. వారు సోమవారం గ్రీవెన్స్ సందర్భంగా వాకాడు మండల తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన తెలుపుతూ తహసీల్దార్ రామయ్యకు వినతి పత్రం అంద జేశారు. పాడి రైతులు మాట్లాడుతూ ఎంతో కాలంగా పశులకు చెరువు లోపలి భాగం మేత మేయడానికి, పశువులు సేదతీరడానికి ఎంతో ఉపయోగ పడేదన్నారు. కాని ఈ సారి కొందరు ఆక్రమ ణదారులు చెరువు లోపల భాగాన్ని ఎక్కువ విస్తీర్ణంలో ఆక్రమించుకుని వ్యవసాయం చేయడంతో ప్రస్తుతం పశువులకు మేత, తాగేందుకు నీరుతోపాటు కాలి బాటలు సైతం ఆక్రమణకు గురై అవస్థలు పడుతున్నామన్నారు. పూర్తి స్థాయిలో పరిశీలన జరిపి న్యాయం చేస్తామని తహసీల్దార్ రామయ్య బదులిచ్చారు.



## 15న మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

వాకాడు, మేజర్‌న్యూస్: వాకాడు మండల పరిషత్ అధ్యక్షురాలు కొడవలూరు. అనుసూయమ్మ అధ్యక్షతన ఈ నెల15వ తేది ఉదయం 10 గంటలకు మండల సాధారణ సర్వసభసమావేశం జరుగుతుందని ఎంపీడీఓ శ్రీనివాసులు తెలిపారు. ఈ సమావేశం నందు వేసవికాలం దృష్ట్యా తాగు నీటి సమస్యపై కూలంకుషంగా చర్చించబడునని ఆయన తెలిపారు. అలాగే మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం 2025–26 ఆర్థిక సంవత్సరం గాను చేపట్టబోవు పనులపై, వివిధ శాఖలకు సంబంధించిన అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష నిర్వ హించబడుతుందన్నారు. పై సమావేశంనకు మండలం పరిషత్ సభ్యులు, జడ్పీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు, వివిధ శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలన్నారు.



## బోయకొండపై కన్నుల పండుగల చండీ హెూమం

చౌడేపల్లి రూరల్, మేజర్‌న్యూస్: శక్తి క్షేత్రం బోయకొండపై సోమవారం చండీ హెూమాన్ని కన్నుల పండుగగా నిర్వహించారు. వేద పండితులు గోవర్ధన శర్మ ఆధ్వర్యంలో ఆలయ ప్రాంగ ణంలోని అమ్మవారి ఉత్సవ విగ్రహం ముందు భక్తులను కూర్చోబెట్టి హెూమాన్ని నిర్వహించారు. ప్రతినెల వచ్చే పౌర్ణమిన లోక సుభిక్షం కోసం చండీ హెూమాన్ని నిర్వహిస్తున్నట్లు వేద పండితులు తెలిపారు. ఈ కార్యక్రమానికి భక్తుల నుంచి విశేష స్పందన లభించింది. ఆలయ అర్చక అధికార సిబ్బంది పాల్గొన్నారు.



## పల్లా శ్రీనివాస్ యాదవ్‌కు శుభాకాంక్షలు



సత్యవేడు, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ విజయ బావుటా, కృషి వలుడు, ఆదర్శనేత, అలుపెరగని శ్రామికుడు జననేత, ప్రియతమ శ్రేయోభిలాషి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ యాదవ్‌కు జన్మదిన శుభా కాంక్షలు, శ్రీనివాసుని దివ్యకృపా కరుణా కటాక్షములతో మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, ఆయురా రోగ్య అష్టైశ్వర్యములతో వర్ధిల్లాలని మనసారా ఆకాంక్షిస్తూ. సత్యవేడు తెదెపా పరిశీలకులు చంద్రశేఖర్ నాయుడు సత్యవేడు తెదెపా కోఆర్డినేటర్, శ్రీపతి బాబు తెలియజేశారు.

## హిందూ ధర్మ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో రథోత్సవ ర్యాలీ

కుప్పం, మేజర్‌న్యూస్: పట్టణంలో వెలసిన రామలింగేశ్వర స్వామి ఆలయం కుంభాభిషేకం, బ్రహ్మోత్సవ ఉత్సవాలు జరుగుతున్న సందర్భంలో సోమవారం రథోత్సవ ర్యాలీని కుప్పం హిందూ ధర్మ పరిరక్షణ సమితి అధ్యక్షుల నరేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు.కుప్పం పట్టణ పురవీధుల్లో రథాన్ని తీసుకొని జైశ్రీరామ్ భారత మాతకు జై నినాదంతో అట్టహాసంగా జరుపు కున్నారు. ర్యాలీ ముగించుకొని అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.దాదాపు 500 మందికి అన్నదానం చేసి తీర్థప్రసాదాలు అందించి స్వామి వారి కృపకటాక్షలు అందరి పైన ఉండాలని ముఖ్యంగా ఇండియా పాకిస్తాన్ బోర్డర్లో జరుగుతున్న యుద్ధంలో పాల్గొంటున్న భారత సైన్యం మరియు వివిధ రూపంలో యుద్ధంలో పాల్గొంటున్న బోర్డర్ ప్రజలకు శక్తి ధైర్యం సాహసాలు ప్రసాదించాలని అలాగే నరేంద్ర మోదీ నాయకత్వం రెంటింపు ఉత్సాహంతో ముందుకు సాగాలని స్వామి వారిని వేడుకుంటూ అందరు భారత మాతకు జై అనే నినాదం పలికారు. మంగళవారం సాయంత్రం పుష్పల్లికి ఎల్లుండి మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వ హిస్తారని తెలియ జేశారు. ఈ కార్యక్ర మంలో ఆలయ కమిటీ సభ్యులు పూజారులు తదితరు లు పాల్గొన్నారు.



# నృసింహుని సేవలో ఎమ్మెల్యే పాశిం

చిల్లకూరు, మేజర్‌న్యూస్: లక్ష్మీ నరసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం ఉదయం ఎంఎల్ఏ డడాక్టర్ పాశం సునీల్ కుమార్ స్వామి సేవలో పాల్గొన్నారు. సోమవారం కలవకొండ గ్రామంలో జరుగుతున్నలక్ష్మీనరసింహ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామి అమ్మవార్లను దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వ హించారు. ఎంఎల్ఏకి ఆలయ పూజారులు ఉత్సవ కమిటీ బాధ్యులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం ఎంఎల్ఏకి తీర్థప్రసాదా లు అందచేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో పెంచలకోన ఆలయ ట్రస్ట్ బోర్డు మాజీ చైర్మన్ తానంకి నానాజీ, ఉత్సవ కమిటీ చైర్మన్ నెలటూరు చిరంజీవి, ఈఓ ముసుమూరు రవికృష్ణ, మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశ్వర్లురెడ్డి, జానకిరామిరెడ్డి, సతీష్‌యాదవ్, రామ చంద్రారెడ్డి, మునిశేఖర్, శివకుమార్, భక్తులు పాల్గొన్నారు.



## గంగమ్మను దర్శించుకున్న మేయర్



తిరుపతి మేజర్‌న్యూస్: తిరుపతి తాతయ్యగుంట గంగమ్మ తల్లిని సోమవారం ఉదయం తిరుపతి నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష దర్శించుకున్నారు. సోమవారం సున్నపు కుండలు వేషాలు సందర్భంగా అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు ఈఓ జయకుమార్, అర్చకులు ప్రత్యేక దర్శనం ఏర్పాటుచేసి తీర్థప్రసాదాలు అందజేశారు. మేయర్ మాట్లాడుతూ మన గ్రామ దేవత గంగమ్మ జాతర భక్తుల సంతోషాల మధ్య కోలాహలంగా జరగాలని కోరుకుంటున్నానుభక్తులకు, తిరుపతి నగర ప్రజలకు ఎలాంటి అవాంతరాలు లేకుండా చూడాలని ఆలయ అధికారులను కోరారు.

## అంకాలమ్మ ఆలయంలో వైభవంగా చిత్రపౌర్ణమి పూజలు

**ఉదయం అమ్మవారికి భక్తుల పాలాభిషేకం**
**సాయంత్రం అమ్మవారి ఊంజల్ సేవ, రాత్రి దాతల అన్నదానం**

సత్యవేడు, మేజర్‌న్యూస్: పిచ్చాటూరు మండలం రామగిరిలో వెలసియున్న అంకాలపరమేశ్వరి ఆలయంలో సోమవారం చిత్రా పౌర్ణమి పూజలు అత్యంత వైభవంగా జరిగింది.ఇందులో భాగంగా ఉదయం ఆలయంలో కొలువైన అమ్మవారి మూల విరాట్‌కు భక్తులు పాలాభిషేకం చేశారు. సాయంత్రం 7 గంటలకు ఆలయంలోని అమ్మ వారి మూలవిరాట్‌కు పూజారి ప్రత్యేక అభిషేక పూజలు నిర్వహించి, వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించి, భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. అనంతరం ఊంజల్ మండపంలో అమ్మవారి ఉత్సవమూర్తిని ఊంజల్ పై ఆధీష్టించి వివిధ రకాల పుష్పాలతో ఉగ్ర రూపిణిగా అలంకరించి ఊంజల్ సేవ నిర్వహించారు.అర్ధరాత్రి 12 గంటల వరకు భక్తులు అమ్మవారి భజన పాటలతో నాట్యం చేస్తూ తన్మయత్వం పొందారు. అనంతరం భక్తులకు దాతలు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.సోమవారం చిత్రా పౌర్ణమి పర్వదినం రావడంతో ఆలయంలో నిర్వహించే పూజలకు భక్తులు పోటెత్తారు. రామగిరితో పాటు చుట్టు ప్రక్కల గ్రామాల నుండి ఈ పూజలకు భారీ సంఖ్యలో భక్తులు హాజరు కావడంతో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా నిర్వాహకులు ఏర్పాట్ల చేశారు.



## రైతులకు నాణ్యమైన నిరంతరాయమైన విద్యుత్ సరఫరా చేయాలి

**కలెక్టర్ యస్.వెంకటేశ్వర్**



తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్: జిల్లాలోని రైతులకు నాణ్యమైన నిరంతరాయమైన విద్యుత్ సరఫరా చేయాలనీ జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ తెలిపారు .సోమవారం స్థానిక జిల్లా కలెక్టరేట్ నందు విద్యుత్ శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ పునరుద్ధరించబడిన పంపిణీ రంగ పథకం ప్రధాన మంత్రి కిసాన్ ఉర్జా సురక్ష ఏవం ఉత్థాన్ మహాభియాన్ పథకంలకు సంబంధించి పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 381 యొక్క 11 కె.వి అగ్రికల్చర్ ఫీడర్స్‌ల నుండి గృహ, వాణిజ్య, పరిశ్రమలకు సంబంధించిన సర్వీసు లను వేరుచేయాలని, వ్యవసాయ రంగంలో విద్యుత్ నష్టాలను తగ్గించడమే ఈ పథకం యొక్క ముఖ్య ఉద్దేశమని ఆర్‌డిఎస్‌ఎస్ పథకం ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. రైతులకు నాణ్యమైన నిరంతరాయమైన విద్యుత్తును సరఫరా చేసే ముఖ్య ఉద్దేశంతో 381 ఫీడర్లను పూర్తిగా వేరు చేయ డం జరుగుతుందని తెలిపారు. దీనికి సంబంధించిన పనులను వేగవంతం చేయాలని అన్నారు. జిల్లాలో 15 సబ్ స్టేషన్‌ల కింద 54 ఫీడర్లలో ఉన్న 6213 వ్యవసాయ పంపు సెట్లకి 142 ఎకరాల ప్రభుత్వ భూములలో పి.ఎం కుసుం ద్వారా 28 మెగా వాట్స్ సోలార్ ప్యానెల్స్ ను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. వ్యవసాయ రైతులకు పగటిపూట విద్యుత్ ను సరఫరా చేయడం కోసం పీఎం కుసుం పథకంను కేంద్ర ప్రభుత్వం వారి ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ పథకం అమలు కోసం టెండర్లకు పిలవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని 5డివిజన్‌ల పరిధి లోని 33/11 కె.వి స్టేషన్లకి దగ్గరలో ఉన్న 14 ప్రాంతాలను గుర్తించి 142ఎకరాలను ఇవ్వమని కలెక్టర్ను ఎస్పీడీసీఎల్ వారు అడుగగా వారు సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఎస్.ఈ సురేంద్ర నాయుడు, ఈఈలు వాసవి లత, బాలాజీ పాల్గొన్నారు.

# స్విమ్స్‌లో ఘనంగా అంతర్జాతీయ నర్సింగ్ దినోత్సవం

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్ :** శ్రీ వెంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్) ఆసుపత్రిలో సోమవారం మధ్యాహ్నం శ్రీ పద్మావతి ఆడిటోరియంలో 115వ అంతర్జాతీయ నర్సింగ్ దినోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించారని మెడికల్ సూపరింటిండెంట్ డా. రామ్ తెలిపారు. ఈ కార్యక్రమానికి స్విమ్స్ సంచాలకులు ఉపకులపతి డా. ఆర్.వి.కుమార్ , నర్సింగ్ సూపరింటిండెంట్ డా. సునీత, కాలేజ్ ఆఫ్ నర్సింగ్ ప్రిన్సిపాల్ డా సుధారాణి, కాలేజ్ ఆఫ్ ఫిజియోథెరపీ ప్రిన్సిపాల్ డా. మాధవి, ఫార్మా కాలేజ్ విభాగాధిపతి డాక్టర్ ఉమామహేశ్వరరావు, డిప్యూటీ రిజిస్ట్రార్ ఎర్రమరెడ్డి జ్యోతిని వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న స్విమ్స్ సంచాలకులు ఉపకులపతి మాట్లాడుతూ అంతర్జాతీయ నర్సుల దినోత్సవం సందర్భంగా అందరికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, వైద్య రంగంలో నర్సింగ్ వృత్తి మహోన్నతమైనదని, నర్సింగ్ వృత్తి దైవత్వంతో కూడుకున్నదని, ఫ్లోరెన్స్ నైటింగేల్ స్వచ్ఛంద సేవకురాలిగా సమాజానికి నర్సింగ్ సేవలందించి వృత్తికి అంతర్జాతీయ గుర్తింపు తెచ్చిపెట్టారని పేర్కొన్నారు. నర్సింగ్ సూపరింటిండెంట్ మాట్లాడుతూ నర్సింగ్ వ్యవస్థాపకురాలు ఫ్లోరెన్స్ నైటింగేల్ పుట్టిన రోజు. సందర్భంగా ఆమె జ్ఞాపకార్థం రోగులకు ఆమె అందించిన అమూల్యమైన నర్సింగ్ సేవలకు గుర్తింపుగా అంతర్జాతీయ నర్సింగ్ కౌన్సిల్ వారు నర్సింగ్ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారని తెలిపారు. నర్సింగ్ వ్యవస్థకు ఫ్లోరెన్స్ నైటింగేల్లు రోల్మోడల్గా పేర్కొంటూ, 2025వ సంవత్సరపు థీమ్ "మన నర్సులు మన భవిష్యత్తు' మన నర్సులను చూసుకోవడం ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం , ఈ సందర్భంగా స్విమ్స్ కార్డియాలజీ సీనియర్ ప్రొఫెసర్ డా. వనజాక్షమ్మ, , నర్సింగ్ సూపరింటెండెంట్ కాంతమ్మ, హెడ్ నర్స్ సునీత తదితరులు ప్రసంగించారు. స్విమ్స్ సంచాలకులు ఉపకులపతి డా. ఆర్.వి.కుమార్ వివిధ పోటీలలో గెలుపొందిన నర్సింగ్ సిబ్బందికి బహుమతులు అందజేసి, వృత్తి నిర్వహణలో ప్రతిభ కనపరచిన మంది నర్సులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో స్విమ్స్ నర్సింగ్ అసోసియేషన్ సభ్యులు, నర్సింగ్ సూపరింటెండెంట్లు, నర్సింగ్ సిబ్బంది, ఇతర విభాగాధిపతులు, సిబ్బంది పాల్గొన్నారు.











# ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో అలసత్వం వద్దు

## - జిల్లా ఎస్పీ వి.ఎన్.మణికంఠ చందోలు

**చిత్తూరు క్రైమ్, మేజర్ న్యూస్:** ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, నిర్దేశించిన గడువులోగా ఫిర్యాదుదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ వి.ఎన్. మణికంఠ చందోలు ఆదేశించారు. సోమవారం నగరం లోని ఏ ఆర్ పోలీస్ కార్యాలయంలో జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు నేరుగా జిల్లా ఎస్పీని అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ ఇంచార్జ్ అడ్మిన్ ఎస్.ఆర్.రాజశేఖర రాజు ని, డి.టి.సి. డి.ఎస్పీ జె.రాంబాబు ని కలిసి తమ సమస్యలను విన్నవించుకున్నారు.

# భూ సేకరణ వద్దని అధికారులకు రైతులు వినతి

**శాంతిపురం మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని దండి కుప్పం,30 సొన్నేగానిపల్లి, అమ్మవారిపేట, రామకుప్పం మండలం మణీంద్రం, కడిసిన కుప్పం,కిల్లాకి పోడు,విజలాపురం రెవిన్యూ గ్రామాల రైతులు తమ భూములను ఇండస్ట్రియల్ కారిడార్ పేరుతో సేకరించవద్దని మంగళవారం అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2003 వ సంవత్సరంలో శాంతిపురం మండలం అమ్మవారిపేట, రామకుప్పం మండలం విజలాపురం,రెవిన్యూ గ్రామాల పరిధిలోని భూములను టైడిల్ సిల్క్ ఫ్యాక్టరీ, లీప్ టు క్లాత్ పేరుతో సదరు రెవిన్యూ గ్రామాల పరిధిలోని రైతుల భూములను ప్రభుత్వం పరిహారం చెల్లించకుండా సేకరించి ఇంతవరకు నిర్మాణం చేపట్టలేదన్నారు.2016-17 సంవత్సరంలో శాంతిపురం మండలంలోని అమ్మవారిపేట,రామకుప్పం మండలం కిల్లాకిపాడు,కడిసిన కుప్పం,మణీంద్రం రెవిన్యూ గ్రామాల పరిధిలో కార్గో ఎయిర్ పోర్టు పేరుతో రైతులకు నష్ట పరిహారం చెల్లించి భూములను సేకరించి ఇంతవరకు నిర్మాణం చేపట్టలేదని తెలిపారు. ఇవి పూర్తి చేయకుండానే మళ్లీ ఇండస్ట్రియల్ కారిడార్ పరిశ్రమలు పేరుతో శాంతిపురం మండలం దండి కుప్పం,30- సొన్నేగానిపల్లి, అమ్మవారిపేట,మరియు రామకుప్పం మండలం మణీంద్రం, కడిసిన కుప్పం,కిల్లాకి పోడు,రెవిన్యూ గ్రామాల పరిధిలో మళ్లీ భూసేకరణ చేపట్టాలని సర్వే చేస్తున్నారు.మేము ఈ భూములను కోల్పోతే మా కుటుంబాల జీవనోపాధి కోల్పోతాము కావున మా భూములను ఇండస్ట్రియల్ కారిడార్ పేరుతో సేకరించవద్దని అధికారులకు విన్నవించుకున్నారు.



# ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కు 28 వినతులు: కమిషనర్ ఎన్.మౌర్య

**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్ :** తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కు 28 వినతులు వచ్చాయని కమిషనర్ ఎన్.మౌర్య తెలిపారు. సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఫోన్ ద్వారా ఐదు మంది తమ సమస్యలు తెలుపగా, 23 మంది నేరుగా వచ్చి వినతులు సమర్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మునిసిపల్ పార్క్ వెనుక ప్రాంతంలో చెత్త వాహనం సక్రమంగా వచ్చేలా చూడాలని, పూల మార్కెట్, సున్నపు వీధిలో ఆక్రమణలు తొలగించాలని, రాజీవ్ నగర్ లోని మసీదు వద్ద నీటి వసతి కల్పించి, మొక్కలు నాటించాలని, చేపల మార్కెట్ వద్ద శుభ్రంగా ఉంచాలని, కొంకచెన్నాయ గుంటలో అక్రమంగా వేసిన యు డి ఎస్ తొలగించాలని, వరదరాజ నగర్ పాచి గుంట వద్ద సక్రమంగా నీరు రావడం లేదని, గతంలో ఇంటికోసం డబ్బులు కట్టామని ఇళ్లివ్వనా, డబ్బులు ఇప్పించాలని కోరారని తెలిపారు. ఆయా సమస్యలను విభాగాల వారికి పంపి వెంటనే పరిష్కరించాలని ఆదేశించాలని కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, రెవెన్యూ అధికారులు సేతు మాధవ్, రవి, డీసీపీ మహాపాత్ర, ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసులు, వెటర్నరీ ఆఫీసర్ డాక్టర్ నాగేంద్ర, డి.ఈ.లు, ఏసిపి లు, తదితరులు ఉన్నారు.



# తిరుపతిలో స్నికర్ హోం సర్వీసెస్ ప్రారంభం

**తిరుపతి ప్రెస్‌క్లబ్ మేజర్‌న్యూస్:** తిరుపతిలో స్నికర్ హోం సర్వీసెస్‌ను టిడిపి నేత జెబి శ్రీనివాస్ చేతుల మీదుగా ఆవిష్కరింపజేశారు. అనంతరం సోమవారం ప్రెస్ క్లబ్లో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా స్నికర్ ఫోన్ సర్వీసెస్ డైరెక్టర్ చైతన్య మాట్లాడుతూ తిరుపతి నగరవాసులకు సులభంగా



హోమ్ సర్వీసెస్ను అందించడం కోసమే తాము ఈ సంస్థను ప్రారంభించడం జరిగిందన్నారు. క్లీనింగ్ ఏసి రిపేర్లు ఎలక్ట్రికల్ రిపేర్లు ప్లంబింగ్ రిపేర్లు వంటి సర్వీసెస్ ప్రజలకు అందిస్తామన్నారు. మరింత సమాచారం కోసం Www.snicker.com సందర్శించవచ్చునని, లేదా 7799466684 నెంబర్ కు కాల్ చేసి సంప్రదించవచ్చునని చైతన్య తెలిపారు.

# గంగమ్మను దర్శించుకున్న మేయర్ డాక్టర్ శిరీష

**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** తిరుపతి శ్రీ తాతయ్యగుంట గంగమ్మ తల్లిని సోమవారం ఉదయం తిరుపతి నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష దర్శించుకున్నారు. సోమవారం సున్నపు కుండలు వేషాలు సందర్భంగా అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు, ఈఓజయకుమార్, అర్చకులు ప్రత్యేక దర్శనం ఏర్పాటుచేసి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ మన గ్రామ దేవత గంగమ్మ జాతర భక్తుల సంతోషాల మధ్య కోలాహలంగా జరగాలని కోరుకుంటున్నాను. భక్తులకు, తిరుపతి నగర ప్రజలకు ఎలాంటి అవాంతరాలు లేకుండా చూడాలని ఆలయ అధికారులను కోరారు.







# శ్రీవారి సేవలో ఏపీ మంత్రులు

**తిరుమల, మేజర్ న్యూస్:** తిరుమల కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వర స్వామిని ఏపీ మంత్రులు దర్శించుకున్నారు. సోమవారం ఉదయం స్వామివారి విఐపీ విరామ సమయంలో ఏపీ వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడు, అలాగే ఎక్సైజ్ మంత్రి కొల్లు రవీంద్ర వేరువేరుగా కుటుంబ సభ్యులతో కలిసి శ్రీవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనం అనంతరం ఆలయ రంగనాయక మండపంలో వేదపండితులు వేద ఆశీర్వచనం అందించగా, ఆలయ అధికారులు స్వామి వారి శేష వస్త్రంతో సత్కరించి తీర్థప్రసాదాలు అందచేశారు. ఆలయం వెలుపల మంత్రి కొల్లు రవీంద్ర మీడియాతో మాట్లాడుతూ ఏపి రాజధాని అమరావతి నిర్మాణ పనులు పునః ప్రారంభించడం చాలా ఆనందంగా ఉందన్నారు.నిర్మాణానికి కావాల్సిన 60 వేల కోట్ల రూపాయల నిధులు తెచ్చుకునే దిశగా ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు.ఇలా ఏపీని సస్య శ్యామలంగా నిలిపేందుకు కృషిచేస్తున్న సీఎం చంద్రబాబుకు ప్రతి ఒక్కరూ తమ సహకారాన్ని అందించాలని అందుకు స్వామి ఆశీస్సులు నిండుగా ఉండాలని కోరు కున్నట్లు తెలిపారు.

# తెదేపా తీర్థం పుచ్చుకున్న రిటైర్డ్ బ్యాంకు ఉద్యోగిని

**చిత్తూరు అర్బన్, మేజర్ న్యూస్ :** చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ సమక్షంలో రిటైర్డ్ బ్యాంక్ ఉద్యోగి తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. చిత్తూరు రాంనగర్ కాలనీ చెందిన ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్‌లో విధులు నిర్వహిస్తూ ఇటీవల పదవి విరమణ చెందిన పీఎస్ లత కుటుంబ సభ్యులతో కలిసి సోమవారం చిత్తూరు లక్ష్మీ నగర్ కాలనీలో ఎమ్మెల్యే వారి కార్యాలయంలో ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్‌ని కలిశారు. తెదేపా విధానాలు, చిత్తూరులో జరుగుతున్న అభివృద్ధి పనులు చూసి పార్టీలో చేరాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి తెదేపా కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బీఎన్ రాజసింహులు, తెదేపా నాయకులు కాజూరు బాలాజీ, బాలాజీ నాయుడు, తెదేపా, జనసేన నాయకులు పాల్గొన్నారు.



# ప్రతిభావంతులకు ల్యాప్‌టాప్, స్మార్ట్ ఫోన్లు పంపిణీ చేసిన కలెక్టర్

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** తిరుపతి జిల్లాలోని తిరుపతి పార్లమెంట్ పరిధిలో గల విభిన్న ప్రతిభావంతులకు జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, జిల్లా రెవెన్యూ అధికారి జి. నరసింహులుతో కలసి జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ ల్యాప్ టాప్‌లు స్మార్ట్ ఫోన్ లను అందజేశారు. సోమవారం మధ్యాహ్నం జిల్లా కలెక్టరేట్ నందు విభిన్న ప్రతిభావంతులకు సుమారుగా రూ. 13,92,000 విలువ గల 24 ల్యాప్ టాఫ్‌లు,(ఒక ల్యాప్ టాఫ్ విలువ 42,000), 24 టచ్ ఫోన్లను (ఒక టచ్ ఫోన్ విలువ రూ.16,000లు) జాయింట్ కలెక్టర్ జిల్లా కలెక్టర్ వారి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జి నరసింహులు,విభిన్న ప్రతిభా వంతుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఏడి ఏ వై శ్రీనివాసులు, సి ఆర్ అండ్ ఎమ్. ఓ జి. కె. రాజశేఖర్, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.





# ఘనంగా టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు



**చిత్తూరు అర్బన్ మేజర్ న్యూస్.** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ రావు యాదవ్ జన్మదిన వేడుకలు సోమవారం చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జిల్లా పార్టీ అధ్యక్షులు డా " సి ఆర్ రాజన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు నియోజకవర్గ ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ , పూతలపట్టు నియోజవర్గం ఎమ్మెల్యే కలికిరి మురళీమోహన్ సమక్షంలో భారీ కేక్ కట్ చేసి పల్లా శ్రీనివాసరావు యాదవ్ కి శుభాకాంక్షలు తెలియ జేసి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ దొరబాబు , రాష్ట్ర పార్టీ అధికార ప్రతినిధి సురేంద్ర కుమార్, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి వెంకటేశ్ యాదవ్, జిల్లా పార్టీ కార్యదర్శి ఇందిరమ్మ, జిల్లా యాదవ సాధికార సమితి అధ్యక్షులు శ్రీధర్ యాదవ్, రాష్ట్ర పార్టీ కార్యదర్శి వెంకటేష్ చౌదరి,జిల్లా పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి జయచంద్ర నాయుడు, మైనార్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఫిరోజ్ ఖాన్, కాజూరు బాలాజీ, ముర్గార్టీ యాదవ్, కార్పొరేటర్ అశోక్,దిలీప్ కుమార్, ఎంపీ ధరణి, అత్తుబాయి, ధరణి ప్రసాద్ జయపాల్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# జాతీయ డెంగ్యూ దినోత్సవ బ్యానర్‌ను ఆవిష్కరించిన్న కలెక్టర్

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** జాతీయ డెంగ్యూ దినోత్సవ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో పీజీ ఆర్ ఎస్ హాల్ నందు బ్యానర్ ను సోమవారం ఆవిష్కరణ చేయడం జరిగింది. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ డెంగ్యూ గురించి అవగాహన పెంచడానికి కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ తొలిసారిగా 2010 మే 16 నుంచి జాతీయ డెంగ్యూ దినోత్సవంను ప్రారంభించారని వర్షాకాలం ముందు వర్షాకాలంలో డెంగ్యూ కేసులు పెరగడం వల్ల... ప్రభుత్వం ముందస్తుగా చర్యలు తీసుక నేలా ప్రజలకు అవగాహన కల్పించడం కోసం ఈ డెంగ్యూ దినం ను ప్రతి సంవత్సరం జరుపుకుంటున్నామని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి, నరసింహులు, ఆనంద మూర్తి, జిల్లా మలేరియా అధికారి, వైద్యాధికారులు, సబ్ యూనిట్ అధికారులు, మలేరియా ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.




# ఘనంగా శ్రీ గోవిందరాజస్వామివారి పొన్నకాల్వ ఉత్సవం





**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** వైశాఖ పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీ గోవిందరాజస్వామివారి పొన్నకాల్వ ఉత్సవం సోమవారం వైభవంగా జరిగింది. ఇందులో భాగంగా ఉదయం 6 గంటలకు ఆలయం నుండి శ్రీదేవి, భూదేవి సమేత గోవిందరాజస్వామి, ఆండాల్ అమ్మవారు, శ్రీకృష్ణస్వామి, విష్వక్సేనులవారు తొమ్మిది మంది దేవేరులతో ఊరేగింపుగా తనపల్లి రోడ్డులో గల పొన్నకాల్వ మండపానికి ఊరేగింపు చేరుకున్నారు. అనంతరం అక్కడ ఉదయం 9 నుండి 11 గంటల వరకు స్వామి, అమ్మవార్లకు స్నపనతిరుమంజనం వేడుకగా నిర్వహించారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, చందనం, కొబ్బరినీళ్లతో స్వామి, అమ్మవార్ల ఉత్సవర్లకు అభిషేకం చేశారు. అనంతరం సేవాకాలం, శాత్తుమొర, ఆస్థానం నిర్వహించారు. సాయంత్రం 4 నుండి 5 గంటల వరకు ఊంజలసేవ, ఆస్థానం చేపట్టారు. ఆ తరువాత సాయంత్రం 5 గంటలకు శ్రీగోవిందరాజ స్వామివారు అక్కడినుండి బయలుదేరి తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయానికి చేరుకున్నారు. గోవిందరాజస్వామి వారు వచ్చే సమయంలో అమ్మ వారి ఆలయంలో ఒక తలుపు మూసి ఉంచుతారు. బావగారైన గోవిందరాజ స్వామివారు వచ్చారని పద్మావతి అమ్మవారు లోపలి నుండి ఆసక్తిగా తొంగి చూస్తారని, అందుకే ఆలయం ఒక తలుపు మూసి ఉంచుతారని పురాణాల ద్వారా తెలుస్తోంది. అక్కడ పూజాధికాలు ముగించుకుని గోవిందరాజస్వామి వారు ఊరేగింపుగా ఆలయానికి బయలుదేరారు. రాత్రి 9.30 గంటలకు తిరిగి శ్రీ గోవిందరాజస్వామి ఆలయానికి చేరుకోవడంతో పొన్నకాల్వ ఉత్సవం ముగుస్తుంది. ఈ కార్యక్రమంలో పెద్ద జీయర్, చిన్న జీయంగార్లు, ఆలయ డిప్యూటీ ఈవో వి.ఆర్. శాంతి, ఏఈఓ ముని కృష్ణారెడ్డి, సూపరింటెండెంట్ లు ఎ.వి.శేషగిరి, చిరంజీవి, ఆలయ ఇన్స్పెక్టర్ లు యు.ధనుంజయ, రాధాకృష్ణ ఇతర అధికారులు, ఆలయ అర్చకులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# టిడిపి గ్రామ కమిటీ ఎన్నికలు

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** మండలంలోని గంగుడుపల్లి పంచాయతీ, దోర్నకంబాల పంచాయితీ, తొండవాడ పంచాయతీలో ఎమ్మెల్యే పులివర్తి నాని ఆదేశాల మేరకు టిడిపి నాయకులు ఆయా పంచాయతీలలో గ్రామ కమిటీ అధ్యక్ష,ఉపాధ్యక్ష, కార్యదర్శులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇందులో భాగంగా గంగుడుపల్లి పంచాయతీలో టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులుగా వాసుదేవరెడ్డి, ఉపాధ్యక్షులుగా రాజశేఖర్, ప్రధాన కార్యదర్శిగా గుణ శేఖర్ ను ఏకగ్రీవ ఎన్నుకున్నారు.అదేవిధంగా దోర్నకంబాల పంచాయతీ టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులుగా లోకేష్ రెడ్డి,ఉపాధ్యక్షులుగా బీగాల మహేష్,ప్రధాన కార్యదర్శిగా శ్రీపతిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.తొండవాడ పంచాయతీ నందు టిడిపిగ్రామ కమిటీ అధ్యక్షుడుగా ఉమాపతి రెడ్డి, ఉపాధ్యక్షులుగా సుదర్శన్,ప్రధాన కార్యదర్శిగా రాఘవేంద్ర యాదవ్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలోటిడిపి నాయకులు గౌస్ బాషా,తులసి రెడ్డి,గిరిధర్ రెడ్డి,కుమార్ రాజా రెడ్డి,మోహన్ రెడ్డి,రఘు యాదవ్,జగన్మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





# కలర్ డయింగ్ కంపెనీల పరిమిషన్లు రద్దు చేయండి

**- నగిరి కౌన్సిలర్లు సమీప ప్రజలు డిమాండ్**

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** కలర్ డయింగ్ కంపెనీల పరిమిషన్లు రద్దు చేయాలని, వాటి నుండి వచ్చే కలుషిత నీరు వల్ల నగిరి పట్టణంలో ప్రజలు కిడ్నీ, సోయారాసిస్ వ్యాధుల బారిన పడుతున్నారని నగిరి పట్టణానికి చెందిన కౌన్సిలర్లు, గ్రామస్తులు సోమవారం చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బాధితులు భాస్కర్, గజేంద్రలు మాట్లాడుతూ 24 సంవత్సరాలుగా నగిరి పట్టణంలో 16 పైగా కలర్ డయింగ్ కంపెనీలు ఉన్నాయన్నారు. ఈ కంపెనీ నుండి వచ్చే వ్యర్థపు నీరు గ్రామంలో ప్రవహించడం వల్ల నీటిలో కెమికల్స్ కరిగి కలుషిత నీరు తయారయ్యిందన్నారు. ఈ నీటిని తాగిన ప్రజలు వివిధ రోగాల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై గత 20 సంవత్సరాలు గామున్ని పల్ కమిషనర్ల కు, పొల్యూషన్ బోర్డ్ అధికారులకు విన్నవించిన ఫలితం లేదన్నారు. ఈ కంపె నీలకు సంబంధించి ప్రభుత్వాలు ఎస్టేట్ ఏర్పాటుచేసి కంపెనీలను నగిరి వెలుపల తరలించాలన్నారు. ఇలాంటి కంపెనీలు ఇక్కడే నిర్వహిస్తుండడం వల్ల ఇలాంటి సమస్య ఉత్పన్న మవుతుందన్నారు. వెంటనేఈ కంపెనీలు వల్ల ప్రజల్ని ఆదుకోవాలని జిల్లా కలెక్టర్‌కు ప్రజలు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ఇంద్రారెడ్డి, ముని తదితరులు పాల్గొన్నారు.





# ఆకట్టుకున్న గంగమ్మ వేషధారణలు

**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి శ్రీ తాతయ్యగుంట గంగమ్మ జాతరలో భాగంగా సోమవారం సున్నపు కుండల వేషం వేసి సున్నపు కుండలు వేషాన్ని ఇద్దరు కైకాల కులస్థులు వేస్తారు. పెద్ద గంగమ్మ చిన్న గంగమ్మ లకు ప్రతీకలుగా ఈ వేషాన్ని వేస్తారు. వీరు పట్టణంలో ప్రతి ఇంటికీ వెళ్ళి హారతులందుకుంటారు. సున్నపు కుండలు వేషధారులను భక్తులు కుర్చీలలో కూర్చో బెట్టి కాళ్ళు కడిగి పాద పూజ చేసి మొక్కుబడి చెల్లించుకుంటారు. స్థానికులు వివిధ రకాల వేషాలు వేసుకొని అమ్మవారిని దర్శించుకుంటారు. భక్తులు అమ్మవారి అనుగ్రహం పొందుతారు.

**తిరుపతి నగర పాలక సంస్థ వారు అమ్మవారికి సారె**

తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయం నుండి ఊరేగింపుగా గంగమ్మ కు సారెను తీసుకెళ్ళి సమర్పించారు కమిషనర్ ఎన్.మౌర్య డిప్యూటీ మేయర్ ఆర్.సి.మునికృష్ణ, కార్పొరేటర్లు, అధికారులు పాల్గొన్నారు

**తుడా ఆధ్వర్యంలో గంగమ్మ తల్లికి సారె...** తుడా ఆధ్వర్యంలో గంగమ్మ తల్లికి సారెను ఊరేగింపుగా తీసుకెళ్లి అందజేస్తున్న తుడా ఉపాధ్యక్షులు ఎన్.మౌర్య, అధికారులు, సిబ్బంది.







## గురజాల ప్రతిమ మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలి

**- టీడీపీ కార్యాలయ కార్యదర్శి మోహన్‌రాజ్**

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ నాయుడు సతీమణి ప్రతిమ పుట్టినరోజు మరెన్నో జరుపుకోవాలని సోమవారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం కార్యదర్శి మోహన్ రాజ్, చిత్తూరు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు ఆర్ మేషక్‌లు సోమవారం మర్యాదపూర్వకంగా గజమాల వేసి దుశ్శాలువతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే సతీమణి ప్రతిమ మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని...బడుగు బలహీన వర్గాల పేదల కొరకు సమాజంలో మరిన్ని సేవలు చేసి ప్రజలు మన్ననలు పొందాలని ఆమెకు కాణిపాక వరసిద్ధి వినాయక స్వామి ఆశీస్సులు ఎల్లవేళలా కలిగి ఉండాలని దేవుని కోరుకున్నారు.

## భయ శంకరుని ఆలయంలో ఘనంగా చైత్ర పౌర్ణమి పూజలు



**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** సూళ్లూరుపేట పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం సమీపంలో వెలసి ఉన్న శ్రీ అభయ శంకరుని ఆలయంలో సోమవారం చైత్ర పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు, ముందుగా స్వామి వారికి అభిషేకాలు చేసి ఆకర్షణీయంగా పుష్పాలతో అలంకరించారు. అనంతరం రుద్రాభిషేకం పూజలు చేశారు ,అలాగే పరమశివునికి పంచ జ్యోతుల హారతి, సప్త జ్యోతుల హారతి, నక్షత్ర హారతి, చంద్ర హారతితో పాటు కుంభ హారతులు ఇచ్చారు, పట్టణతెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఆకుతోట రమేష్ అద్వర్యంలో జరిగిన ఈ పూజల్లో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని పూజలు చేశారు. అనంతరం భక్తులకు ఆకుతోట రమేష్ చేతులు మీదుగా అన్నప్రసాదాలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో కట్టబోయిన వెంకటేష్ యాదవ్,కొండల్ రావు తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాత సుఖీభవ పథకానికి అర్హులైన రైతులు ఈ నెల 20లోగా నమోదు చేసుకోవాలి

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** మండలంలోని అర్హులైన రైతులకు రాష్ట్ర ప్రభుత్వం మరియు కేంద్ర ప్రభుత్వం కలిసి అన్నదాత సుఖీభవ మరియు పీఎం కిసాన్ పథకాల కింద మే నెలాఖరులోపు మొత్తం రూ. 20,000 ఆర్థిక సహాయాన్ని మూడు విడతలుగా వారి బ్యాంకు ఖాతాలకు జమ చేయనుంది. ఇందులో రాష్ట్ర ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రూ. 14,000, కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ పథకం ద్వారా రూ. 6,000 అందించనుంది. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారిని హేమలత తెలిపారు. ఈ ఆర్థిక సహాయాన్ని పొందాలనుకునే ప్రతి అర్హత కలిగిన రైతు మే 20వ తేదీ లోపు తమ పరిధిలోని రైతు సేవా కేంద్రంలోని సిబ్బందిని సంప్రదించి అన్నదాత సుఖీభవ పోర్టల్‌లో నమోదు చేసుకోవాల్సిన అవసరం ఉంది. రైతులు తమ ఆధార్ నంబరు, భూమి వివరాలు మరియు వెబ్‌ల్యాండ్ సమాచారం సరిగ్గా ఉన్నదిగా నిర్ధారించుకొని, ఈ-కెవైసీ ప్రక్రియను పూర్తి చేయాలి. ఈ పథకాలకు అర్హులైనవారు భూములపై హక్కులు కలిగిన రైతులు మాత్రమే. అయితే, కేంద్ర లేదా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, ప్రభుత్వ రంగ సంస్థలలో పనిచేసేవారు, స్థానిక సంస్థల శాశ్వత ఉద్యోగులు, నెలకు రూ. 10,000కు మించిన పెన్షన్ పొందేవారు, ఆదాయ పన్ను చెల్లించే వారు. అర్హత కలిగిన ప్రతి రైతు తప్పనిసరిగా ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని మండల వ్యవసాయ అధికారిని సూచించారు.

## స్థిర నివాసం ఉన్నవారికి ఇంటి పట్టాలి ఇవ్వండి




నగరి, మేజర్ న్యూస్: సిపిఐ పట్టణ కార్యదర్శి వేలన్ అధ్యక్షతన ఎమ్మార్వోకి ఇంటి స్థలానికి సంబంధించి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ నగరి నియోజకవర్గ కార్యదర్శి కోదండయ్య మాట్లాడుతూ నగరి మున్సిపాలిటీ పరిధిలో నిరుపేదలకు ఇంటి స్థలాల కేటాయించాలని సిపిఐ ఆధ్వర్యంలో వ్యక్తిగత అర్జీలను రెవెన్యూ అధికారులకు ఇవ్వడం జరిగింది. అర్జీలను పూర్తిస్థాయిలో క్షేత్రస్థాయిలో విచారించి నిజమైన పేదలకు ఇంటి స్థలాలు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని అదేవిధంగా నగరి మున్సిపాలిటీలో పని చేయు మున్సిపల్ కార్మికులకు స్వీపర్స్ కాలనీ ఏర్పాటు చేయాలని కోరారు. నత్తం కండిగ దళితవాడలో నిర్మించుకున్న నివాసముంటున్న ఇండ్లకు ఇంటి పట్టాలు ఇవ్వాలని కోరడం జరిగింది. గతంలో పూర్తిస్థాయిలో సర్వేయర్‌ను కేటాయించి కట్టుకున్న ఇళ్లను క్రమబద్ధీకరించి వెంటనే వాళ్ళకి రెండు సెంట్లు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అక్కడ అర్హులు అయిన వారికి ఇంటి స్థలాలు కూడా కేటాయించాలని కోరడం జరిగింది. అనంతరం ఎమ్మార్వో కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూర్తిగా మీరిచ్చిన అర్జీలపై సర్వే చేస్తామని ఆ విధంగా రెవెన్యూ అధికారుల్ని పంపి క్షేత్రస్థాయిలో విచారిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి వేలన్, నాయకులు శేఖర్, బాషా, మురళి, రాజేంద్ర, చినరాన్, నత్తం కండ్రిగ గ్రామ కమిటీ నాయకులు యేసయ్య, మహేంద్ర నాథ్, సురేష్, కుప్పయ్య, పాల్గొన్నారు.

## ఉమ్మడి చిత్తూరు జిల్లా ఏపీజేవీవో అండ్ విఎల్ఓ అసోసియేషన్ కార్యవర్గం ఏకగ్రీవం




**చిత్తూరు అర్బన్, మేజర్ న్యూస్:** ఉమ్మడి చిత్తూరు జిల్లా ఆంధ్రప్రదేశ్ అండ్ వెటర్నరీ లైవ్ స్టాక్ ఆఫీసర్స్ అసోసియేషన్ కార్యవర్గం ఎన్నికలు ఆదివారం స్థానిక ఎన్జీవో హోమ్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్జీవో అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కేవీ రాఘవులు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఎన్నికల అధికారిగా యూనియన్ రాష్ట్ర నాయకులు రామకృష్ణ, అసిస్టెంట్ ఎన్నికల అధికారిగా రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి విజయసారథి వ్యవహరించారు. పారా వెటర్నరీ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై సమావేశంలో చర్చించారు. ఐక్యమత్యంతో పోరాడి పారా వెటర్నరీ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని రాష్ట్ర నాయకులు పిలుపునిచ్చారు. అనంతరం ఉమ్మడి చిత్తూరు జిల్లా వారా వెటర్నరీ అసోసియేషన్ నాయకత్వాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా లోకనాథం, అసోసియేట్ అధ్యక్షులుగా సుబ్రహ్మణ్యం, ప్రధాన కార్యదర్శిగా చిట్టి బాబు, ఉపాధ్యక్షులుగా నరసింహులు, శివకుమార్, అనిల్ కుమార్ ఎన్నికయ్యారు. అలాగే సహాయ కార్యదర్శిగా ప్రదీప్ కుమార్, శ్రీనివాసులు కోశాధికారిగా వసంత కుమారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు శశిధర్ రెడ్డి ,సేవా నాయక్ లతోపాటు ఉమ్మడి జిల్లాల పారా వెటర్నరీ ఉద్యోగులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కారానికి చర్యలు చేపట్టండి



**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** సమస్యలు పరిష్కారానికి అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఎంపీపీ ఏవి బ్రహ్మానంద రెడ్డి అన్నారు. సోమవారం మండల కార్యాలయంలో సాధారణ సర్వసభ్య సమావేశం ఎంపీడీవో ఇందిరా ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా శాఖల వారీగా ప్రగతిని చదివి వినిపించారు. వేసవిలో మంచి నీటి ఎద్దడి నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఏఈ పవన్ కుమార్ సూచించారు. పంచాయితీ కార్యదర్శులు గ్రామాలలో పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ధ చూపాలని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వచ్చిన రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఢిల్లీ రాని, తాసిల్దార్ వెంకటరమణ, వైస్ ఎంపీపీ లావణ్య, ఎంపీటీసీలు చంద్రశేఖర్ రెడ్డి, మునేంద్ర యాదవ్, మంజుల, కృష్ణవేణి అమ్మ, సర్పంచులు మురగయ్య, హిమాల్ రెడ్డి, సాంబయ్య యాదవ్, భారతి తదితరులు పాల్గొన్నారు.

## పరుశురామేశ్వర స్వామిసేవలో కోనసీమ జిల్లా కలెక్టర్ సతీమణి

**ఏర్పేడు, మేజర్‌న్యూస్:** శ్రీ పరశురామేశ్వర స్వామి వారి సేవలో కోనసీమ జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ సతీమణి మహేష్ నివేదితస్వామి దర్శించుకున్నారు. వారికి ఆలయ మర్యాదలతో



పూర్ణకుంభ స్వాగతం ఏర్పాటు చేశారు. అనంతరం వినాయక స్వామి ఆశీర్వాద మండపం నందు వేద పండితులచే ఆశీర్వదించారు. కార్యక్రమంలో ఆలయ మాజీ చైర్మన్ బత్తలగిరి నాయుడు, కార్యనిర్వాహణాధికారి స్వామి దర్శనం ఏర్పాటు చేశారు.

## యస్వీయూ ఫిజిక్స్ విద్యార్థికి విదేశాల్లో పరిశోధనకు అవకాశం

**: వీసీ, రిజిస్ట్రార్**

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** స్థానిక శ్రీ వేంకటేశ్వర విశ్వ విద్యాలయం నందు ఫిజిక్స్ విభాగంలో పీజీ పూర్తి చేసిన సిహెచ్. బ్రహ్మరెడ్డికి విదేశాల్లో పరిశోధన చేయడానికి అవకాశం లభించింది. ఈ పరిశోధన సమయంలో నెలకు లక్ష రూపాయలు స్కాలర్షిప్ ఆయన అందుకోనున్నారు. కొరియాలోని పూసన్ నేషనల్ యూనివర్సిటీలోని కెమికల్ మెటీరియల్స్ డిపార్ట్మెంట్లో ఈ విద్యార్థి పరిశోధన చేయనున్నారు. ఈ సందర్భంగా యస్వీయూ ఉపకులపతి ఆచార్య అప్పారావు, రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడు, భౌతికశాస్త్రం విభాగాధిపతి ఆచార్య దేవప్రసాదరాజు విద్యార్థిని అభినందించారు.



## ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సిస్టర్స్ డే



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న సీనియర్స్ నర్సింగ్ ఆఫీసర్స్‌కు సిస్టర్స్ డే సందర్భంగా విజయ్ కుమారి, వజంతా, అన్నపూర్ణ, గార్లకు ఏఐటియుసి ఆధ్వర్యంలో పూలమాలలుతో, దుస్యాలవాలతో సత్కరించి స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐటిసి గౌరవాధ్యక్షులు జనమాల గురవయ్య మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చేటటువంటి పేదలకు వైద్య సేవలు అందిస్తున్న సిస్టర్స్ అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు కరోనా టైంలో తమ ప్రాణాలు అడ్డుపెట్టి రోగుల ప్రాణాలను కాపాడడంలో సిస్టర్స్ ముందు ఉన్నారన్నారు విధి నిర్వహణలో ఎక్కడ వెనకంజ వేయకుండా పేద మధ్యతరగతి ప్రజలకు వైద్యం అందించడంలో సహనం, ఓర్పుతో వైద్యం అందిస్తున్న సిస్టర్స్ అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో రోడ్ల గోపి, ఢిల్లీ భాష, నిజాముద్దీన్, సుబ్రహ్మణ్యం ,మూర్తి, చాంద్ బాషా, జాకీర్ తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి కార్యకర్తకు శ్రద్ధాంజలి ఘటించిన మాజీ ఎమ్మెల్యే బియ్యపు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి మండలం ఊరందూరు గ్రామం



నాగోలు పకీర్ రెడ్డి అనారోగ్యం కారణంగా ఆకస్మిక మృతి చెందారు. వారి పార్థివ దేహానికి మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకి ప్రగాఢసానుభూతి తెలియజేశారు.

## ఘనంగా అంతర్జాతీయ నర్సులు దినోత్సవం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** అంతర్జాతీయ నర్సులు దినోత్సవం సందర్భంగా సోమవారం శ్రీకాళహస్తి నియోజకవర్గ జనసేన ఇంఛార్జి వినుత కోటా శ్రీకాళహస్తి పట్టణం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి, రేణిగుంట పట్టణం ప్రభుత్వ ఆసుపత్రి లోని నర్సులను ఘనంగా సన్మానించి వారికి అంతర్జాతీయ నర్సులు దినోత్సవ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపి, వారికి స్వీట్స్ పంచి పెట్టడం జరిగింది. ఈ సందర్భంగా వినుత కోటా మాట్లాడుతూ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తరఫున, జనసేన పార్టీ తరఫున వారి సేవలను గుర్తించి సన్మానించామని తెలిపారు, నర్సులు ఎంతో ఓపికతో వచ్చే ప్రతి రోగిని చూసుకుంటారని, వైద్య రంగంలో నర్సులు అందిస్తున్న సేవలు అనన్య సామాన్యమని, ఫ్లోరెన్స్ నైటింగేల్ స్ఫూర్తితో... రోగులకు స్వస్థత కలిగేలా వృత్తికి గౌరవాన్ని తీసుకువస్తున్నారని కొనియాడారు. నిస్వార్ధంగా వారు అందించే సేవలు వెలకట్టలేనివని అన్నారు. నర్సుల చేతి స్పర్శ కూడా రోగిలో మానసిక స్థైర్యాన్ని, సాంత్వన కలిగిస్తుందని తెలిపారు, కోవిడ్ సమయంలో నర్సుల సేవలు వర్ణనాతీతం అని కొనియాడారు. కోవిడ్ లో సొంత కుటుంబ సభ్యులు దగ్గరకి రావడానికి ఆలోచించే పరిస్థితుల్లో, తమ ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి సేవలు అందించారని అభినందించారు. నర్సులకు ఎలాంటి సమస్యలు ఉన్నా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ద్వారా పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు పేట చంద్ర శేఖర్, చిన్న తోటి నాగరాజు, జగదీష్, రవి కుమార్ రెడ్డి, పేట చిరంజీవి, జ్యోతీ రామ్, సురేష్, ఉదయ్, డుమ్ము రాయల్, దినేష్, అనురాధ, త్యాగరాజులు, అనురాధ, శారద, ముకేష్, వార్డు మెంబర్ బాషా, జ్యోతీ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



# వృద్ధులను చేరదీసి వారికి సేవ చేయడం..గొప్ప వరం

## –ఆర్కాట్ కృష్ణ ప్రసాద్



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** వృద్ధాప్యంలో ఉన్నటువంటి ఏ ఆసరాలేని వ్యక్తులను చేరదీసి, వారికి సేవ చేయడం గొప్ప వరమని లయన్స్ క్లబ్ ఆఫ్ తిరుపతి శ్రీ శ్రీనివాస అధ్యక్షుడు ఆర్కాట్ కృష్ణ ప్రసాద్ అన్నారు.సోమవారం స్థానిక భవాని నగర్ లోని"ఆదరణ"వృద్ధాశ్రమానికి లయన్స్ క్లబ్ ఆఫ్ తిరుపతి శ్రీ శ్రీనివాస ఆధ్వర్యంలో ఒక నెలకి సరిపడా 15 వేల రూపాయల విలువైన టీ పౌడర్ ప్యాకెట్స్, చక్కెర ఉద్దిపప్పు తదితర వస్తువులను వృద్ధాశ్రమ నిర్వాహకురాలు వసంతమ్మకు అందజేశారు.ఈ సందర్భంగా కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ..ఇలాంటి ఏ ఆసరాలేని వృద్ధులకు అండగా లయన్స్ క్లబ్ ఆఫ్ తిరుపతి శ్రీ శ్రీనివాస ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.అనంతరం లయన్స్ క్లబ్ ఆఫ్ తిరుపతి శ్రీ శ్రీనివాస సభ్యురాలు శాంతి మాట్లాడుతూ మానవసేవే మాధవసేవ అన్న సూక్తిని గౌరవించి తాము సేవ చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆవుల ఈశ్వర్ రెడ్డి,శాంతి నాడార్, శేషాద్రి తదితరులు పాల్గొన్నారు.

# పీహెచ్సీ ఆసుపత్రి ఆకస్మిక తనిఖీ



**పలమనేరు, మేజర్‌న్యూస్:** రూరల్ మండలంలోని కొలమాసనపల్లె ప్రభుత్వ ఆసుపత్రిని జిల్లా క్షయ నివారణ, లెప్రసి ఎయిడ్స్ నివారణ అడిషనల్ డిఎంహెచ్ఓ అధికారి డాక్టర్ వెంకట ప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... టీబి ముక్తి భారత్ అభియాన్ 100 రోజుల క్యాంపులను ఎలా నిర్వహించాలని అందుకు తగిన సూచనలు సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో పీహెచ్సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అనుకి, సూపర్వైజర్ మధు, సీనియర్ టీబి ల్యాబ్ సూపర్వైజర్ విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మారెమ్మ గుడిలో లాయర్లు ప్రత్యేక పూజలు



**పలమనేరు, మేజర్‌న్యూస్:** పలమనేరు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం సాయంకాలం మారెమ్మ గుడిలో ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరము కూడా మారెమ్మ తల్లికి, గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుందన్నారు. మారెమ్మ గుడి వద్ద మేళతాళాలతో పండరి భజనలతో పిల్లంగోయలతో కార్యక్రమాన్ని నిర్వహించినారు. అనంతరం ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలమనేరు బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎల్. భాస్కర్, లోకేష్, లక్ష్మీపతికు ప్పరాజులు, చంద్రశేఖర్, పరమశివప్ప, రెడ్డప్ప,కవిత, మోహన్ రెడ్డి, కృష్ణమూర్తి, గోపాలకృష్ణయ్య, నారాయణరెడ్డి, తోపాటు లాయర్లు అందరూ పాల్గొన్నారు.

# ఉర్దూ డిఐ పోస్టులు వెంటనే భర్తీ చేయాలి

## – రూట నాయకుల డిమాండ్





**చిత్తూరు అర్బన్ మేజర్‌న్యూస్:** రాష్ట్రంలోని చిత్తూరు, కర్నూలు, అనంతపురం, కడప, కృష్ణ, ,గుంటూరు, బాపట్ల, విశాఖపట్నం, తూర్పు, పశ్చిమ గోదావరి, నెల్లూరు, ప్రకాశం జిల్లాల ఉర్దూ డీఐ డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ స్కూల్స్, ఉర్దూ రేంజ్ పోస్టులు అర్హులైన వారితో భర్తీ చేయాలని రాష్ట్ర ఉర్దూ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సయ్యద్ ఇక్బాల్ , సయ్యద్ ముష్తాఖ్ సంయుక్త ప్రకటనలో కోరారు.ఉర్దూ పాఠశాలల పర్యవేక్షణకు, విద్యార్థుల విద్యాభివృద్ధికి ,ఉర్దూ ఉపాధ్యాయులకు మార్గదర్శకులుగా ఉర్దూ డిఐ లు ఎంతో దోహదపడతారని, ఉర్దూ డిఐ లు లేని కారణంగా గత దశాబ్ద కాలంగా ఉర్దూ పాఠశాలలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఎంతో నష్టపోయాయరని ఉర్దూ డిఐ పోస్టులు వెంటనే భర్తీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# పూర్వ విద్యార్ధుల ఆత్మీయ కలయిక



**సూళ్లూరుపేట రూరల్, మేజర్‌న్యూస్:** మండల పరిధిలో ని దామా నెల్లూరు పంచాయితీలో ఉన్న జిల్లా పరిషత్ హైస్కూలో 2005 నుండి 2011 సం వరకు కలిసి చదువుకున్న విద్యార్థిని, విద్యార్థులు సోమవారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేసుకుని చదువుని నేర్పిన గురువులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విరమణ పొందిన హెచ్. యం. కె.శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ దామా నెల్లూరు పాఠశాలలో విద్యను అభ్యశించిన విద్యార్దులు అనేక రంగాలలో ఉన్నందుకు నాకు గర్వంగా ఉందన్నారు.మీరు పూర్వ విద్యార్థులు ఆత్మీయ కలియిక పేరుతో కులాలకు, మతాలకు, సంబంధం లేకుండా అందరిని కలుపుకొని మా లాంటి గురువులను ఒకే వేరిక మీదకు పిలిచినందుకు సంతోషంగా ఉందన్నారు. ముఖ్యంగా నేను చెప్పేది ఒకటే మంచి విద్యార్థు లు కూడ మంచి తల్లి తండ్రులు గా మీ కుటుంబాన్ని మంచి మార్గంలో నడిపించా న్నారు. అంతే కాకుండ చిర కాలం మీరు ఉన్నంత వరకు వినయం, విధేయత, సంస్కారం అనేది చాలా విలువైనది ని అన్నారు. అనంతరం పూర్వ విద్యార్థి లు మాట్లాడుతూ మన కు జన్మ నిచ్చింది. తల్లి తండ్రులు అయితే మనకు విద్యను. విధేయతను, సంస్కారాన్ని, మంచిని, అందించి మనలను ఉన్న త స్థాయి కి తీసుకు వచ్చే ది గురువులు మాత్రమే. అన్నారు.దామా నెల్లూరు పాఠశాల అప్పటి లో ఖాళీగా ఉన్న పాఠశాలను పూర్వ వైభవానికి తీసుకు వచ్చిన రాధాక్రిష్ణా లాంటి గురువు శ్రీనివాసులు రెడ్డి తన సొంత బిడ్డల కంటే మమ్మలను ప్రేమగా హక్కున చేర్చుకోని మాకు క్రమ శిక్షణ తొ మాకు విద్యను అందించారు.ఈ కార్యక్రమంలో అపాద్యాయులు, పూర్వ విద్యార్థిని విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# కల్వర్టును ఢీ కొన్న తిరుమల ఆర్టీసీ బస్సు : 30 మందికి పైగా గాయాలు

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని, పూతలపట్టు– నాయుడు పేట జాతీయ రహదారి,అగరాలపంచాయతీ సమీపంలో, నారాయణ కాలేజీ వద్ద తిరువన్నామలై నుండి తిరుపతికి వస్తున్న తిరుమల డిపో ఆర్టీసీ బస్సు అదుపుతప్పి కల్వర్టును ఢీకొనడంతో 30 మందికి పైగా గాయాలు పాలయ్యారు.విషయం తెలుసుకున్న చంద్రగిరి పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని, గాయపడ్డ వారిని అంబులెన్స్ ద్వారా చంద్రగిరి హాస్పిటల్ కి తరలించారు. కొందరిని అత్యవసర చికిత్స కోసం చంద్రగిరి హాస్పిటల్ నుండి తిరుపతికి రుయా ఆసుపత్రికి తరలించారు. పోలీసులు ఇచ్చిన సమాచారం మేరకు పౌర్ణమి సందర్భంగాతిరువన్నామలై కి వెళ్లి తిరిగి వస్తున్న క్రమంలో ఆదివారం అర్ధరాత్రి 12 గంటల ప్రాంతంలోడ్రైవర్ కునుకు తీసిఉండడంతోఈ ప్రమాదం జరిగి ఉండొచ్చమని తెలిపారు. ఈ ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.





# ఆర్టీసీ బస్సు కియా కారు ఢీ- మహిళ మృతి : ముగ్గరికి గాయాలు

**రొంపిచెర్ల, మేజర్‌న్యూస్:** తమిళనాడులోని అరుణాచలం ఆలయానికి వెళుతూ జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక మహిళ మృతి చెందగా మరో ముగ్గురు తీవ్రంగా గాయపడిన సంఘటన తిరుపతి – మదనపల్లి జాతీయ రహదారిలో జరిగింది. బాధితుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.... వైయస్సార్ కడప జిల్లా, యర్రమ్మక్క పల్లెకు చెందిన రమణ కుటుంబ సభ్యులు ఏడుగురు అరుణాచలం ఆలయ దర్శనం కోసం ఆదివారం బయలుదేరారు. చిత్తూరు మీదుగా వెళ్లాల్సిన వారు తిరుపతికి వెళ్లి అక్కడ దేవుని దర్శనం చేసుకుని మళ్లీ అరుణాచలం పోదామని వెళుతుండగా రొంపిచెర్ల మండలం, పెద్దగొట్టిగల్లు బస్ షెల్టర్ వద్ద తిరుపతి నుంచి రాయచోటికి వెళ్తున్న ఏపీ 39 యు ఎఫ్ 7956 ఆర్టీసీ డీలక్స్ బస్సు, అరుణాచలం వెళుతున్న కియా సెల్టోస్ కారు ఏపీ 39ఎస్ క్యూ 1257 ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో కియా సెల్టోస్ కారు ఢీ కొన్నాయి. ఈ ప్రమాదంలో కియా సెల్టోస్ కారులో ప్రయాణిస్తున్న రమణ(59), భార్య రాధ(55), చైతన్య (16), రేష్మికా (4) గాయపడ్డారు. గాయపడిన వారిని 108 వాహనంలో చికిత్స కోసం పీలేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే గాయపడిన మహిళ రాధ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. దైవదర్శనానికి వెళుతూ జరిగిన ప్రమాదంలో మహిళ మృతి చెందడంతో కుటుంబ సభ్యులు బోరున విలపిస్తున్నారు. ఈ ప్రమాదంలో ఆర్టీసీ బస్సు, కియా సెల్టోస్ వాహనాలు రెండూ దెబ్బ తిన్నాయి. రొంపిచర్ల పోలీసులు సంఘటన స్థలాన్ని సందర్శించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.







# పాడితోనే రైతుల అభివృద్ధి



**రామచంద్రపురం, మేజర్ న్యూస్:** పాడి పశువులతో రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని రామచంద్రపురం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు తిరుమలరెడ్డి అన్నారు. సోమవారం కుప్పం బాదురు, నెన్నూరు, పశు వైద్య కేంద్రంలో సబ్సిడీ పశువుల దానను పశు వైద్య అధికారులు హేమకుమార్, జయ కిషోర్ తో కలసి రైతుల కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువుల ఆహార భద్రత పథకంలో భాగంగా 50% సబ్సిడీతో 11 వందల విలువచేసే 50 కేజీల దాన బస్తా ను రైతులకు అందజేశారు. మొదట ఎస్సీ ఎస్టీ పాడి రైతులకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. మండలంలో పశువులకు నీరు త్రాగడానికి రహదారులు ప్రక్కన 80 నీటి తొట్లను నిర్మించారన్నారు. ఎన్ ఆర్ జి ఎస్ లో అర ఎకరా పశు గ్రాసం పెంపకానికి 33 వేల రూపాయలు చెల్లిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి కోర హరి ప్రసాద్ నాయుడు, ఉమ్మడి చిత్తూరు జిల్లా తెలుగు యువత కార్యదర్శి సురేంద్ర నాయుడు, నాయకులు ప్రకాష్ యాదవ్, మహేష్ నాయుడు, ధనంజయులు రాయల్, కుప్పారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బస్సు ప్రమాద బాధితులను పరామర్శించిన డిపిటిఓ



**తిరుపతి ఎడ్యుకేషన్, మేనేజర్ న్యూస్:** ఆదివారం అర్ధరాత్రి చంద్రగిరి సమీపంలోని అగరాల వద్ద తిరుమల ఆర్టీసీ బస్సు డివైడర్ ను ఢీకొన్న ఘటనలో ప్రయాణికులు తీవ్ర గాయాలు పాలై తిరుపతి రుయా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. సోమవారం జిల్లా ప్రజా రవాణాధికారి (డిపిటిఓ) కె.వెంకటరావు ఆసుపత్రికి వెళ్లి క్షతగాత్రులను పరామర్శించి, వారికి అందిస్తున్న చికిత్సపై సంబంధిత డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా క్షతగాత్రులైన ప్రయాణికుల వైద్య ఖర్చులకోసం సంస్థ నుండి ఆర్థిక సాయం అందించారు.ఈ ప్రమాదం జరిగిన వెంటనే జిల్లాలోని అన్ని డిపోల డ్రైవర్లను అప్రమత్తం చేయాలని ఆయా డిపో మేనేజర్లకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది.జరిగిన ప్రమాద విషయంపై కడప జోనల్ చైర్మన్ పూల నాగరాజు విచారం వ్యక్తం చేశారు.క్షతగాత్రులకు మెరుగైన వైద్య సదుపాయం కలిగేలా చూడాలని డిపిటిఓను ఆదేశించారు.అలాగే క్షతగాత్రులను ఫోన్ ద్వారా పరామర్శించడంతోపాటు వారికి అందుతున్న వైద్య సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు.

# సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన పెంచుకోవాలి

**రొంపిచెర్ల, మేజర్ న్యూస్:** రైతులు సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన పెంచుకోవాలని వ్యవసాయ శాఖ అధికారిని సుధారాణి తెలిపారు. సోమవారం బొమ్మయ్యగారి పల్లి రైతు సేవా కేంద్రంలో స్కిల్ ఆఫ్ చిత్తూరు– డిజిటల్ ట్రైనింగ్ పై రైతులకు శిక్షణ కార్యక్రమం ను శిక్షకులు వెంకటరమణ నాయక్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు స్మార్ట్ ఫోన్ ఎలా ఉపయోగించాలో తెలుసుకోవాలన్నారు. స్మార్ట్ ఫోన్‌ల వలన కలిగే లాభాలు, వాటి నష్టాలను తెలియజేశారు. ఫోన్ పే, గూగుల్ పే వంటి యాప్ లను వ్యవసాయ సమాచారం కోసం అగ్రి సెంట్రల్ ప్లాన్ టిక్స్, ఎన్ పీ ఎస్ ఎస్ వంటి వ్యవసాయ యాప్ ల వినియోగం, యూట్యూబ్ ద్వారా వ్యవసాయం చేయు విధానాలపై అవగాహన కల్పించారు.



అలాగే వ్యవసాయ పథకాలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాల గురించి రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్ర సిబ్బంది ఎం.సుజాత, మంజుల తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల నుండి అందే అర్జీలకు గడువు లోపు పరిష్కారం చూపాలి

**ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 238 అర్జీలు**
**కలెక్టర్ డా ఎస్. వెంకటేశ్వర్**



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కార వేదికకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని, (పిజిఆర్ఎస్) కార్యక్రమంలో వచ్చిన అర్జీలను నాణ్యతతో పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం జిల్లా కలెక్టరేట్ నందు ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్)లో జిల్లా కలెక్టరేట్ కార్యాలయమునకు మారుమూల ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులకు వేసవి దృష్ట్యా ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు నిర్వహించిన పిజిఆర్ఎస్ పరిష్కార వేదిక ఆవరణంలో వారు కూర్చోడానికి వీలుగా కుర్చీలు, త్రాగునీటి సౌకర్యం, మజ్జిగ ప్యాకెట్లు వచ్చిన అర్జీదారులకు అందించి ఎటువంటి అసౌకర్యం కలగకుండా వారియొక్క సమస్యలను సావధానంగా వింటూ అర్జీలు స్వీకరించారు. జిల్లాలోని డివిజన్, మండల స్థాయి వరకు ఆర్డీవోలు తాసిల్దారులు, ఎంపిడిఓలు తదితర అధికారుల వీడియో కాన్ఫరెన్స్ అనుసంధానంతో అర్జీదారుల సమస్యలపై అధికారులతో అక్కడికక్కడే వర్చువల్ విధానంలో మాట్లాడి పరిష్కారం చూపుతున్నారు. ఈ సందర్భంగా పీజిఆర్ఎస్ అర్జీలను నిర్దేశిత గడువులోపు పరిష్కరించాలని, పెండింగ్ అర్జీలను నిర్ణీత గడువులోగా అర్థవంతంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ తో పాటు డిఆర్ఓ నరసింహులు, డిప్యూటీ కలెక్టర్లు దేవేంద్ర రెడ్డి, శివశంకర్ నాయక్,రోజ్ ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి వినతులను స్వీకరించి, ఆన్లైన్ నమోదుతో అర్జీదారులకు రసీదులు అందించారు.

**శాఖల వారీగా అర్జీల వివరాలు...** రెవెన్యూ -142, మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్- 14, సివిల్ సప్లై - 8, వాటర్ రిసోర్సెస్- 9, సర్వే అండ్ లాండ్ రికార్డ్స్ - 13, స్కూల్ ఎడ్యుకేషన్ - 8, రూరల్ పావర్టీ - 4, ఏపీఎస్పీడీసీఎల్ -3, పోలీస్ -16, నేషనల్ హైవే -1, రూరల్ డెవలప్మెంట్ -4, రోడ్స్ అండ్ బిల్డింగ్స్ -2, పబ్లిక్ హెల్త్ -2, ట్రైబల్ వెల్ఫేర్ -2, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ -1, హౌసింగ్ -2, జి ఎస్ డబ్ల్యూ ఎస్ - 1, ఏపీ ఎస్సీ కార్పొరేషన్ - 1, సోషల్ వెల్ఫేర్ - 1, ఎండోమెంట్ -1, వక్ఫ్ బోర్డ్ - 1, బీసీ వెల్ఫేర్ -1 , బీసీ కార్పొరేషన్ - 1, వెరసి మొత్తం 238 వినతులు రావడం జరిగిందని సంబంధిత అధికారులు అందరూ వచ్చిన అర్జీలపై ప్రత్యేక దృష్టి పెట్టి వేగవంతంగా పరిష్కరించాలని స్పందనకు హాజరయిన వివిధ శాఖలకు సంబందించిన జిల్లా అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.




# స్వర్ణరథంపై మెరిసిన పద్మావతి అమ్మవారు

(మొదటిపేజీ తరువాయి)



పెరుగు, తేనె, చందనం, కొబ్బరి నీళ్లతో అభిషేకం చేస్తారు. రాత్రి 7.30 నుండి 8.30 గంటల వరకు అమ్మవారు ఆలయ నాలుగు మాడ వీధుల్లో ఊరేగి భక్తులను కటాక్షించనున్నారు. ఈ కార్యక్రమంలో టిటిడి ఆలయ అర్చకులు బాబుస్వామి, డిప్యూటీ ఈఓ గోవింద రాజన్, సూపరింటెం డెంట్ రమేష్, ఆలయ ఇన్స్పెక్టర్లు చలపతి, సుభాస్కర్, సుబ్బరాయుడు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# వైభవంగా వైశాఖ పౌర్ణమి గరుడ సేవ



(మొదటిపేజీ తరువాయి)

సప్తగిరులు గోవింద నామ స్మరణతో మారుమ్రోగాయి. పౌరాణిక నేపథ్యంలో 108 వైష్ణవ దివ్యదేశాలలోనూ గరుడసేవ అత్యంత ప్రాముఖ్యతను సంతరించుకుంది. గరుడవాహనం ద్వారా స్వామివారు దాసానుదాస ప్రపత్తికి తాను దాసుడని తెలియజెబుతారు. అంతేగాక జ్ఞాన వైరాగ్య ప్రాప్తికోరే మానవులు జ్ఞానవైరాగ్య రూపాలైన రెక్కలతో విహరించే గరుడుని దర్శిస్తే సర్వపాపాలు తొలగుతాయని భక్త కోటికి తెలియజెబుతున్నాడు.

# పీజీఆర్ఎస్ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి



**జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందే ప్రతి అర్జీని సత్వరమే పరిష్కరించాలని అధికారులను కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. సోమవారం జిల్లా సచివాల యంలో నిర్వహించిన ప్రజాసమస్యల పరిష్కార వేదికలో భాగంగా కలెక్టర్ మాట్లాడుతూ మూడు నెలలు పలమనేరు డివిజన్‌లో పీజీఆర్ఎస్ కార్యక్ర మం నిర్వహించాలని నిర్ణయించామని, చిత్తూరులో నిర్వహించిన పీజీఆర్ఎస్‌లో దాదాపు 250 అర్జీలు వచ్చాయని, ఇందులో రెవెన్యూ సమస్యలు అధికం గా గుర్తించామన్నారు. పలమనేరు డివిజన్‌లో వరుసగా పీజీఆర్ఎస్ నిర్వహించడం వలన పలమ నేరు డివిజన్ నుండి అందే అర్జీల సంఖ్య తగ్గాయన్నారు. ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమా నికి మండలస్థాయి అధికారులు పాల్గొనేలా శాఖాధి పతులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజల అర్జీలకు సంబంధించి ఎన్డార్స్మెంట్‌లు స్పష్టంగా ఇవ్వాలన్నారు. పరిష్కరించిన అర్జీలకు ఆడిట్ నిర్వహిస్తా మని, నాణ్యమైన పరిష్కారం చూపాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ విద్యాధరి, డిఆర్ఓ మోహన్‌కుమార్, ఆర్డీఓ శ్రీనివాసులు పాల్గొన్నారు.

# కపిలేశ్వరాలయంలో వైభవంగా పత్ర పుష్పయాగం

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి కపిలేశ్వరాలయంలో సోమవారం పత్ర పుష్పయాగం వైభవంగా జరిగింది. ఉదయం స్వామివారిని సుప్రభాతంతో మేల్కొలిపి, అభిషేకం నిర్వహించారు. అనంతరం ఉదయం కపిలేశ్వర స్వామివారు, కామక్షి అమ్మవారి ఉత్సవర్లకు నవ కలశ స్నపన తిరుమంజనం నిర్వహించారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, పంచామృతాభిషేకం, చెరుకు రసం, కొబ్బరి నీళ్ళు, విబూది, పసుపు, చందనంలతో అభిషేకం చేశారు. ఉదయం 10 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు పత్ర పుష్పయాగ మహోత్సవం జరిగింది. ఇందులో చామంతి, గన్నేరు, మొగలి, సంపంగి, జాజి, రోజా, తామర, మల్లి, వృక్షి, కనకాంబరంలతో పాటు బిల్వ పత్రం, తులసి, పన్నీరు ఆకులతో స్వామి, అమ్మవార్లకు పత్ర పుష్పయాగం నిర్వహించారు. ఆంధ్ర, కర్ణాటక, తమిళనాడుల నుండి 2 టన్నుల పత్రాలు, 2 టన్నుల పుష్పాలను దాతలు విరాళంగా అందించారు. ఆలయంలో అర్చక పరిచారకుల వల్ల, అధికార అనధికారుల వల్ల, భక్తుల వల్ల ఏవైనా లోపాలు జరిగి ఉంటే వాటికి ప్రాయశ్చిత్తంగా పత్ర పుష్పయాగం నిర్వహిస్తారని అర్చకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈవో జీ.దేవేంద్రబాబు, గార్డెన్ డిప్యూటీ డైరెక్టర్ ఎస్. శ్రీనివాసులు, ఏఈవో కె.సుబ్బరాజు, ఆలయ ఇన్స్పెక్టర్ ఎం. రవికుమార్, ఆలయ అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.







జనం కోసమే
నేటి దినపత్రిక సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం. మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.
కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

## వేణుగోపాల స్వామి ఆలయంలో అల్పాహారం



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటినగరం వెలసిన రుక్మిణి సత్యభామ సమేత సంతాన వేణుగోపాల్ స్వామి ఆలయంలో తిరుపతికి చెందిన. అనిల్ కుమార్ రెడ్డి పద్మనాభ రెడ్డి వారు వారి కుటుంబ సభ్యులు అల్పాహారం ఏర్పాటు చేసినట్లు ఆలయ అధికారి సురేష్ కుమార్ తెలిపారు. నేడే ఆలయంలో కోయిల్ ఆల్వార్ తిరుమంజనం శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు భాగంగా జరిగే కోయిల్ ఆల్వార్ తిరుమంజనం మంగళవారం ఉదయం 7:30 నుంచి 11 వరకు నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు.

## కావమ్మ మారయ్య దేవస్థానం కుంబాభిషేకంలో వైకాపా నేతలు



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** పట్టణంలోని బహుదూర్ పేట శ్రీశ్రీశ్రీ కావమ్మ మారయ్య నూతన దేవాలయం విగ్రహ శిఖర ప్రతిష్ట మహాకుంభాభిషేకం మహోత్సవంలో మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి, దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు పాల్గొన్నారు. శ్రీ శ్రీ శ్రీ కావమ్మ మారయ్య స్వాములను దర్శించుకున్న అనంతరం పండితులు ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బుల్లెట్ జయ శ్యామ్ రాయల్, కళ్యాణి, ప్రకాష్, శివ,గుణ, శ్రీవారి సురేష్, మున్నా రాయల్, ఉత్తరాజి శరవణ కుమార్, కంఠ ఉదయ్ కుమార్. చంద్ర. వేదం బాలిరెడ్డి, వెంకటేశ్వర్లు నాయుడు, జీవీకే రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆధార్ కార్డు నమోదు కార్యక్రమం ప్రారంభం



**శ్రీకాళహస్తి రూరల్, మేజర్‌న్యూస్:** ముచ్చివోలు గ్రామ సచివాలయంలో సోమవారం ఉదయం ఆధార్ కార్డులు నమోదు కార్యక్రమం ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇచ్చినట్లు గ్రామ సచివాలయ కార్యదర్శి వినోద్ కుమార్ తెలిపారు సచివాలయ పరిధిలోని గ్రామాలు ప్రజలు తమ పేర్లు నమోదు చేసుకునేటప్పుడు ఆధార్ కార్డులో తప్పుగా తమ పేర్లు నమోదయినట్లైతే సరిదిద్దుకొనుటకు పిల్లల కొరకు ఆధార్ కార్డు నమోదు చేసుకున్నందుకు సచివాలయంలో తగిన ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు భవిష్యత్తులో ప్రతి ఒక్కరికి ఆధార్ కార్డు తప్పనిసరి అవసరం కనుక గ్రామీణలు తగిన ఆధారాలు చూపించి అట్లయితే నమోదు కార్యక్రమం సులభతరం అవుతుందని తెలిపారు రేషన్ కార్డులో తమ పిల్లల పేర్లు నమోదు చేసుకునేటకు కొత్త రేషన్ కార్డుల కొరకు ఆధార్ కార్డులు అవసరం కనుక లేనివారు ఎర్రగుడిపాడు గిరిజన ప్రాంతాల నుండి ఎండను సైతం లెక్కచేయక సచివాలయం వచ్చి ఆధార్ కార్డు నమోదు చేసుకున్న చేసుకున్నారు గ్రామ సచివాలయం కార్యదర్శి గిరిజనుల కొరకు ప్రత్యేక శ్రద్ధ వహించి ఆధార్ కార్డు నమోదు చేసుకున్నందుకు తగిన ఏర్పాట్లు చేశారు కార్యక్రమంలో డిజిటల్ అసిస్టెంట్లు మురళి శ్రీనివాసులు విఆర్ఓ పూర్ణిమ మహిళా సంరక్షణ కార్యదర్శి అనూష ప్రగతి స్వచ్ఛంద సంస్థ కోఆర్డినేటర్ చంద్రశేఖర్ ఆధార్ కార్డులు నమోదు చేయించుటకు గిరిజన ప్రాంతాల నుండి ప్రజలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## వైకాపా నాయకుడికి నివాళి



**రొంపిచెర్ల, మేజర్‌న్యూస్:** వైఎస్ఆర్సీపీ నాయకులు, వార్డు మెంబర్ ఎర్రయ్య మృతికి ఎంపీపీ చిచ్చిలి పురుషోత్తం రెడ్డి, జెడ్పీటీసీ రెడ్డీశ్వర్, రొంపిచెర్ల మండలం వైఎస్ఆర్సీపీ నాయకులు నివాళులర్పించారు. మండలంలోని చెంచమ రెడ్డి గారి పల్లి గ్రామపంచాయతీ, ఆర్. బెస్తపల్లి కి చెందిన వార్డు మెంబర్ ఎర్రయ్య సోమవారం అనారోగ్యంతో మృతి చెందారు. దీంతో ఆయన మృతదేహాన్ని వైఎస్సార్సీపీ నాయకులు సందర్శించి, పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన కుటుంబానికి వైఎస్సార్సీపీ ఎల్లవేళలా అండగా ఉంటుందని అన్నారు. పార్టీ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ విజయశేఖర్, సర్పంచ్ కాకులారం సుధారాణి, మాజీ సర్పంచ్ లు రామనారాయణ రెడ్డి, సిబ్బాల రవీంద్ర, వైఎస్ఆర్సీపీ మండల కన్వీనర్ కరీముల్లా, వైఎస్సార్సీపీ నాయకులు సూర్య నారాయణ రెడ్డి, శ్రీనాథ నాయుడు, అమరనాథ రెడ్డి, కుమార్ రెడ్డి, రాజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక అలంకరణలోశ్రీకొండ మల్లీ శ్వర స్వామి



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని మాంబేడు పంచా యితీ డిఆర్ అండ్ కండ్రిగ సమీపంలోని అరుణగిరి క్షేత్రంలో వెలసి ఉన్న శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీ కొండ మల్లీ శ్వర స్వామికి అభిషేక పూజలు చేశారు.సోమవారం శ్రీ కొండమల్లీ శ్వర స్వామినిప్రత్యేకంగా అలంకరించారు. స్వామివారికి అభిషేక పూజలు చేశారు. భక్తులు స్వామివారిని దర్శించుకు న్నారు. అనంతరం అక్కడే ఉన్న పంచముఖ ఆంజనేయస్వామిని భక్తులు దర్శించుకున్నారు. కార్యనిర్వహులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం జరిగింది. అన్నమయ్య కీర్తనలతో భక్తులను అలరింపజేశారు.

## రుయా ఆసుపత్రి ఆకస్మిక తనిఖీ చేసిన ప్రిన్సిపల్ సెక్రటరీ వీర పాండ్యన్



**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** సోమవారం కమిషనర్ ఆఫ్ హెల్త్ , ఫ్యామిలీ వెల్ఫేర్ ప్రిన్సిపల్ సెక్రెటరీ, ఏపీ ఎంఎస్ ఐ డి సి వైస్ చైర్మన్ %డ% మేనేజింగ్ డైరెక్టర్, జి.వీర పాండ్యన్, రుయా హాస్పిటల్ లో కొత్తగా నిర్మించిన సిటీ డయాగ్నోస్ సెంటర్ ని ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైక్రో బయాలజీ, బయో కెమిస్ట్రీ, పెథాలజీ, ఎంఆర్ఐ, సిటీ, రేడియాలజీ డిపార్ట్మెంట్ విభాగ అధిపతులను పిలిపించి, విభాగాల వారీగా అన్ని గదులను తనిఖీ నిర్వహించారు, అన్ని వసతులు ఉన్నవా లేదా ఇక ఏమైనా కావలసిన వసతులు గురించి అడిగి తెలుసుకున్నారు.అన్ని విభాగ అధిపతులను ఒక మారు విభాగాలను తనిఖీ చేసుకోమని ఆయన కోరినారు. త్వరలో ఈ సిటీ డయాగ్నెన్సీ సెంటర్ ని ప్రజలకు ఉపయోగంలో తీసుకొని రావాలని , సూచనలు కూడా అందించారు. పై విషయాలన్నీ చర్చించుకుని మరొక మారు తనిఖీ నిర్వహించి పేద రోగులకు ఉపయోగకరంగా 24 7 కాలమాన ప్రకారం పేద ప్రజలకు, రోగ నిర్ధారణ పరీక్షల కొరకు, ఈ సెంట్రల్ ల్యాబ్ ను ఉపయోగంలోకి తీసుకొని రావాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం లో రుయా ఆసుపత్రి అదనపు వైద్య విద్య సంచాలకులు, సూపరిటెండెంట్ డాక్టర్ జె రాధ, ఎస్ వి వైద్య కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు, తిరుపతి జిల్లా వైద్యాధికారి డాక్టర్ బాలకృష్ణ నాయక్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ డి ఎస్ ఎన్ మూర్తి, డాక్టర్ మాధవి లత, డాక్టర్ శ్రీధర్, వైద్యులు, వైద్యాధికారులు, ఏపీ ఎం ఎస్ ఐ డి సి ఉన్నతాధికారులు, ఎస్ వి వైద్య కళాశాల పిఆర్ఓ వీర కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## చెవిరెడ్డి తప్పు చేయకుంటే విచారణకు సహకరించండి

**- టిడిపి తిరుపతి రూరల్ మండలం అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి**

**తిరుపతి ప్రెస్ క్లబ్ మేజర్‌న్యూస్ :** తిరుపతి గ్రామీణ మండలం తుమ్మలగుంట కెవిఎస్ పార్క్ కు రూ. 22 కోట్ల నిధులు ఎందుకు మళ్ళించారన్న విషయంలో మాజీ ఎమ్మెల్యే శివ రెడ్డి భాస్కర్ రెడ్డి ప్రజలను రెచ్చగొడుతున్నారని, తప్పు చేయకుంటే విచారణకు సహకరించాలని టిడిపి మండల అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి సూచించారు. సోమవారం తిరుపతి ప్రెస్ క్లబ్లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థకు రెండు పర్యాయాలు చైర్మన్ గా పనిచేసే నేడు కెవిఎస్ పార్క్ ను తుడాకు అప్పగిస్తుంటే




ఎందుకు అడ్డుపడుతున్నారని ప్రశ్నించారు. తుడాలో జరిగిన నిధుల గోల్మాలకు సంబంధించి కూటమి ప్రభుత్వం విచారణకు ఆదేశించిన నేపథ్యంలో తుమ్మలగుంట కెవిఎస్ పార్క్ కు తుడా నుండి రూ. 22 కోట్ల రూపాయలు గ్రామపంచాయతీ ఖాతాకు మళ్లించడంపై సందిగ్ధకత ఏర్పడిందన్నారు. దీనిపై తుమ్మలగుంట గ్రామస్తులను రెచ్చగొడుతూ తుడ అధికారులను గ్రామంలోకి అడుగుపెట్టనివ్వకూడదని చెప్పడం మాజీ ఎమ్మెల్యేకు తగదన్నారు. తుడా నుండి బదలాయింపు జరిగిన నిధులతో చంద్రగిరి నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు చేయాలని ఎమ్మెల్యే పులివర్తి నాని సంకల్పించారని, తాను అధికారంలో ఉంటే నియోజకవర్గ అభివృద్ధి గురించి ఎందుకు పట్టించుకోలేదు పునరాలోచించుకోవాలన్నారు. అభివృద్ధి జరిగి ఉంటే ప్రజలు మాజీ ఎమ్మెల్యేను, ఆయన కుమారుడిని ఎందుకు పక్కన పెట్టారో ఆత్మ విమర్శ చేసుకోవాలన్నారు. ఇకనైనా వ్యర్థం ప్రేలాపనలు మాని అభివృద్ధికి, విచారణకు సహకరించాలని అన్నారు. విధుల బదలాయింపు వెనుక తుడా, ఎంపీడీవోలు, సెక్రటరీల పాత్ర ఉన్నట్లుగా అనుమానిస్తున్నామన్నారు. విజిలెన్స్ విచారణలో పూర్తిస్థాయి వివరాలు త్వరలోనే వెలుగులోకి రానున్నాయన్నారు. ఈ విలేకరుల సమావేశంలో పేరూరు శ్రీనివాసులు, గణపతి నాయుడు, కత్తి సుధాకర్, మునిశేఖర్ రాయల్, సుధా పాల్గొన్నారు.

## అభయ వీరాంజనేయ స్వామికి బుద్ధ పౌర్ణమి పూజలు

**చౌడేపల్లి రూరల్, మేజర్ న్యూస్:** మండలంలోని శెట్టిపేట పంచాయతీ మేకల్చినపల్లి గ్రామస్తులైన మునస్వామి రాజు కమలమ్మ గుడి నిర్మాతలు సహకారంతో మండలంలోని పందిళ్ళపల్లి పంచాయతీ ముదిరెడ్డిపల్లి గ్రామంలో వెలసిన శ్రీ అభయ వీరాంజనేయ స్వామి బుద్ధపౌర్ణమి పూజలు సాంప్రదాయబద్ధంగా నిర్వహించడం జరిగింది. ముదిరెడ్డిపల్లి వాస్తవాలు మధు జ్యోతి కుటుంబ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఉదయాన్నే ఆలయ ప్రధాన అర్చకులు చాణిక్య స్వామి ఆధ్వర్యంలో ఆలయంలో అభిషేకం అన్నదానం స్వామి వారికి సమర్పించడం జరిగింది. ఈ ప్రాంతం నుంచే కాక చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు రావడంతో భక్త జన సంద్రమైంది.

